ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 16, అక్టోబర్ 2025 16 పేజీలు



## బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో మరింత చేరువుగా సమాచారం

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

2లో







# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్‌టైం రికార్డు

**148.03 లక్షల మెట్రిక్ టన్నులతో చరిత్ర**

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపండి**

**వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లతో మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలో చరిత్రాత్మక రికార్డు సృష్టించిందని మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదైందని, ఇది రైతుల కష్టానికి నిదర్శనమని అన్నారు. అధిక దిగుబడి దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొంటూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రవాణా వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడా

2వ పేజీలో...

## అగ్రనేత ఆశన్న లొంగుబాటుకు
# రంగం సిద్ధం

**అదే బాటలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యులు రాజమన్ రనిత**

**బస్తర్ ఐజీతో కాంకేర్ ఎస్పీతో చర్చలు పూర్తి అయినట్లు సమాచారం**

**జగదల్‌పూర్‌లో నేడు ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి లొంగుబాటుకు సర్వం సిద్ధం**



**చర్ల, అక్టోబర్ 15, (ప్రభాతవార్త)** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న ఆలియాస్ రూపేష్ !! తక్కెళ్ల పల్లి వాసుదేవరావుతోపాటు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత డిస్కో రోడ్ ఏరియా కమిటీ కార్యదర్శి రాజు సలాంతో పాటు వివిధ కేడర్లకు చెందిన డెబ్బై మంది మావోయిస్టు నేడు జగధల్ పూర్ లో చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి లేదా హోంశాఖ మంత్రి విజయ్ శర్మల నేతృత్వంలో లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం..మావోయిస్టు పార్టీలో జరిగిన వర్గ విభేదాల కారణంగా పార్టీ రెండుగా చీలినట్లు

2వ పేజీలో...





## కామారెడ్డిలో.. ఘోర ప్రమాదం

2వ పేజీలో...

**బోనకల్ మండలం ముష్టికుంట్లకు చెందిన ముగ్గురు మృతి**

**మృతులలో 4నెలల చిన్నారి**

**గ్రామంలో విషాదచాయలు**

కామారెడ్డి సమీపంలోని 44వ జాతీయ రహదారిపై భిక్కనూర్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన నాలుగు నెలల చిన్నారితో సహా ముగ్గురు మృతి చెందారు.

**బోనకల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



## పేరుకే గవర్నమెంట్ టీచర్..?

**అధిక ప్రాధాన్యత తన ప్రైవేట్ వ్యాపారానికే**

**వైరా, ప్రభాతవార్త**

వైరా మండల పరిధిలోని కొండపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయురాలు నెల నెల జీతం మాత్రం ప్రభుత్వం నుంచి తీసుకుంటూ తను మాత్రం అధిక ప్రాధాన్యత తను నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యాపారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పేరుకు మాత్రమే పాఠశాలకు వస్తూ వచ్చి రావడం తోనే అక్కడ నడిపిస్తున్న ప్రైవేట్ సామ్రాజ్యానికి కొంతమంది సూపర్వైజర్లుగా పెట్టి వారితోనే ఫోన్ కాల్స్ మాట్లాడుతూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చదువు

2లో...

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డ్

(మొదటి పేజీ తరువాయి..)



నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు వివరాలను వెంటనే నమోదు చేసి, 48 గంటల లోపు రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం తరలింపు, నిల్వ, మిల్లర్లతో సమన్వయం విషయంలో జిల్లా స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైతే మోలిక సదుపాయాల కల్పన కోసం అదనపు ఖర్చులకు వెనుకాడరాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు కూడా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన యాసంగి సీజన్‌లో కలెక్టర్ల సమన్వయంతో సత్ఫలితాలు సాధించా మన్నారు. ఈ వానాకాలంలో అధిక దిగుబడి దృష్ట్యా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎటువంటి సమస్యలు వచ్చినా తక్షణమే నన్ను లేదా పౌర సరఫరాల కమిషనర్‌ను సంప్రదించండి. మేము 24 గంటలు అందు బాటులో ఉంటాం" అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొను గోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌లతో కలిసి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ వానాకాలం ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, సుమారు 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగవచ్చని అంచనా వేశామని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, తడిపరీక్ష పరికరాలు వంటి మోలిక సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించేందుకు రవాణా వసతులు, నిల్వ గోదాములు, మిల్లర్లతో సమన్వయం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపే చెల్లింపులు జరిగేలా అన్ని చర్యలు తీసుకు న్నామని తెలిపారు. ఈ వానాకాలం కొనుగోళ్లు రైతులకు సౌకర్యవంతంగా, పారదర్శకంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరి స్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్రనేత ఆశన్న లొంగుబాటుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)



తెలుస్తుంది. పార్టీలో నెలకొన్న విభేదాల కారణంగా పెద్ద ఎత్తున లొంగుబాట్లకు మార్గం సుగుమం అయ్యినట్లు పోలీసు అధికారులు భావిస్తున్నారు. మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ హిడ్మా జగన్ వంటి మరికొంత మంది అగ్రనేతలు ఆయుధాలు వీడి శాంతి చర్చలకు ఒప్పుకునేది లేదని పునర్ఘాటించడంతో ఆయుధాలు వీడి చర్చలు చేద్దామని ఆయుధాలు విడేందుకు సిద్ధమని మల్లోజుల తక్కెళ్లపల్లి వాసుదేవరావు వంటి నేతలు ప్రకటనలు ఇవ్వడంతో ఉన్న కొద్దోగొప్పో సెంట్రల్ కమిటీ సభ్యులు రెండుగా చీలినట్లు అయ్యింది.ఇదే సమయంలో పార్టీతో విభేదించిన మావోయిస్టు అగ్రనేతలు తమకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వాలకు ఆయుధాలు వీడి లొంగిపొవడానికి సందేశం పంపారు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ అధికారులు లొంగుబాట్లుకు మార్గం సుగుమం చేసారు.ఇదే కోవలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో గడ్చిరోలిలో మల్లోజుల వేణుగోపాల్ తోపాటు మరో 60 మంది వివిధ కేడర్లకు చెందిన సభ్యులు లొంగిపొయిన విషయం తెలిసిందే..అదే కోవలో సిసి కమిటీ సభ్యుడు ఆశన్నతో పాటు మరో డెబ్బై మంది మావోయిస్టులు జగధల్ పూర్ లో లొంగుబాటుకు సంభందిన ఏర్పాట్లను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ దగ్గరుండి మరి పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం..

### ఆశన్న జీవిత ప్రస్థానం

అత్యంత ప్రమాదకరమైన మావోయిస్టు నాయకులలో ఒకరైన తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న భార్య శ్రీ విద్యను జూలై 24న హైదరాబాద్‌లో తెలంగాణ పోలీసులు అరెస్టు చేసిన తర్వాత అతని సుదీర్ఘ జాడ మళ్లీ వెలుగులోకి వచ్చింది. నిషేధిత సిపిఐ (మావో యిస్ట్) సీనియర్ క్యాడర్ శ్రీ విద్య అరెస్టుతో ఆశన్నపై పోలీసులు దృష్టి సారించారు. మావోయిస్టు వ్యూహకర్త మూడు దశాబ్దాలుగా పట్టుబడకుండా తప్పించుకుంటున్న నాయకుడు ఆశ అలియాస్ రూపేష్ (తక్కెళ్లపల్లి వాసుదేవరావు) ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అబుజ్‌మఢ్ అడవుల నుండి పనిచే స్తున్నాడు. ఉద్యమ సమయంలో మధ్య భారత దేశం అంతటా ప్రాణాంతక గెరిల్లా కార్యక లాపాలను కొనసాగిస్తున్నాడని నమ్ముతారు. మాస్టర్ వ్యూహకర్త మరియు బాంబు తయారీ దారుగా అతని ఖ్యాతి అత్యంత అధునాతన భద్రతా చర్యలను కూడా తప్పించుకుంటూ అటవి ప్రాంతంలో అదృశ్యమయ్యే తీరు అతని సొంతం అప్పటి వరంగల్ (ఇప్పటి ములుగు జిల్లా)లోని పోలోనిపల్లి గ్రామంలో జన్మించిన ఆశన్న మధ్యతరగతి వెలమ కుటుంబానికి చెందినవాడు. ఐటీఐ పాలిటెక్నిక్‌లో చదివిన తర్వాత, 1991లో పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యుజి)లో చేరాడు. అంచెలంచెలుగా ఎదిగాడు. గడిచిన దశాబ్ద కాలంలో వరంగల్ జిల్లాలో పోలీస్ స్టేషన్లపై దాడులు, రైల్వే లైన్ల విధ్వంసం వంటి 48 కి పైగా క్రిమినల్ కేసుల్లో అతను స్వచ్ఛందంగా పాల్గొన్నట్లు పోలీసు రికార్డులు తెలుపుతున్నాయి. 1999లో హైదరా బాద్‌లో పీడబ్ల్యుజి యాక్షన్ టీమ్‌కు అధిపతిగా నియమితుడయ్యాక పార్టీలో అతని ఎదుగుదల ప్రారంభమైంది. ఒక దశాబ్దం తర్వాత, అతన్ని సీపీఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అతన్ని కేంద్ర కమిటీ సభ్యుడిగా నియమించి ఉండవచ్చని నిఘా వర్గాలు భావించిన అప్పటి సమయంలో దండకారణ్య వాయువ్య సబ్‌జోనల్ కమిటీకి ఇన్‌ఛార్జ్‌గా తాను ఉన్నానని ఆశన్న ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. తెలుగు హిందీ గోండి భాషలలో నిష్ణాహితుడు ఆశ అన్త్యంత సాహోసపేతమైన రాజకీయంగా అస్థిరపరిచే మావోయిస్టు దాడులలో ఆశన్న గుర్తుకు వస్తాడు. 2000 సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి ఎ. మాధవ రెడ్డిని చంపిన ల్యాండ్‌మైన్ దాడి 1999లో హైదరాబాద్‌లో ఐపీఎస్ అధికారి కె.ఎస్. ఉమేష్ చంద్రను పట్టపగలు కాల్చి చంపడం వంటి ఘటనలకు ఆయన ప్రధాన సూత్రధారి. 2003లో తిరుపతి కొండపైన అలిపిరి ఘాట్ రోడ్డులో క్లేమోర్ మైన్‌లను ఉపయోగించి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జరిపిన దాడిలో సూత్రదారి ఆశన్ననే. చంద్రబాబు నాయుడు ప్రాణాలతో బయటపడినప్పటికీ నాటి దాడి రాష్ట్ర నక్సల్స్ వ్యతిరేక విధానంలో ఒక మలుపుగా నిలిచింది.2003 మరియు 2007లో మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్ధన్ రెడ్డిపై జరిగిన బహుళ హత్యాయత్నాలతో ఆశన్న కూడా సంబంధం కలిగి ఉన్నాడన ఆరోపనలు వినిపిం చాయి. అనంతరం జరిగిన దాడిలో ముగ్గురు సహాయకులు మరణించారు.నాడు రిమోట్‌డెటోనేటెడ్ ల్యాండ్‌మైన్‌లను ఆయన ఉపయో గించారని ఫోరెన్సిక్ నిపుణులు సూచించారు. దండకారణ్యంలోని బునియాడి కమ్యూనిస్ట్ శిక్షణా పాఠశాలలో ఆశన్న సైనిక శిక్షకుడిగా కూడా పనిచేశాడని పేలుడు పదార్థాలు, నిఘా సేకరణ మరియు ఆకస్మిక దాడుల వ్యూహాలలో ఆయన బోధన చేసేవాడని ప్రస్తుతం ఉద్యమంలో ఉన్న చాలా మందికి ఆశన్న శిష్యులే అని తెలిసింది. తెలంగాణ మహారాష్ట్ర మరియు ఛత్తీస్‌గఢ్ అంతటా కార్యకలాపాలకు మార్గనిర్దేశం చేస్తూ ఆ బృందం యొక్క సైనిక నిఘా విభాగానికి కూడా ఆయన నాయకత్వం వహించినట్లు సమాచారం. నాలుగు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని యుద్ధతంత్రంలో అరితేరిన మావోయిస్టు అగ్రనేత నేడు పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు నిర్భందం పెగడంతో లొంగిపొనున్నాడు..నేటి ఆశన్న ఉద్యమ ప్రస్థానం ముగిసి ప్రజా జీవనంలోకి అడుగిడుతున్నాడు..

### సుక్మా లో 27 మంది మావోయిస్టులు లొంగుబాటు

చత్తీస్‌గఢ్ లో భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్ తో మావోయిస్టులు పెద్ద ఎత్తున లొంగిపొతున్నారు.భుధవారం సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ ఛవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపొయారు.వీరిలో పది మంది మహిళలు ఉన్నారు.లొంగిపొయిన మావోయిస్టులపై 50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ కిరణ్ ఛవాన్ తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవనం గడపాలని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.



# కామారెడ్డిలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)



గ్రామంలోని మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు,ముష్టికుంట్ల గ్రామానికి చెందిన గద్దల ఆగన్ (భరత్ కుమార్)కు ఆదిలాబాద్ కు చెందిన జాన్విన్(25)కు 2020లో వివాహం అయ్యింది. ఆమెకు జోయల్ (4), జాక్సన్ (4నెలలు) పిల్లలు ఉన్నారు. ఈ నెల 7న పిల్లలిద్దరిని తీసుకుని పుట్టింటిలో నిద్ర చేసేందుకు జాన్విన్ కామారెడ్డి వెళ్ళింది. ఆమె తండ్రి కిషన్ కామారెడ్డిలో చర్చి ఫాస్టర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో వారి కుటుంబం ఆదిలాబాద్ నుండి కామారెడ్డికి వచ్చింది. బుధవారం ఉదయం మనవడు జాక్సన్ కు టీకా వేయించేందుకుగాను తండ్రికిషన్తో కలిసి తన ఇరువురు పిల్లలను తీసుకొని స్కూటీపై బయలుదేరి వెళుతున్న క్రమంలో ఎదురుగా రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ వీరి స్కూటీని ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే పాస్టర్ కిషన్ (50) కూతురు జాన్విన్, మనవడు జోయల్ (4) మృతి చెందారు. నాలుగు నెలల పసికందు జాక్సన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో తుది శ్వాస విడిచినట్లు తెలిసింది. దీంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. కాగా పుట్టింటికి వెళ్లి వస్తానని చెప్పి ఇరువురు చిన్న పిల్లలతో కలిసి వెళ్లిన కోడలు పిల్లలురోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ముష్టికుంట్ల గ్రామంలో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. ఆగన్(భరత్ కుమార్) చింతకాని మండలం చిన్నమండవలో చర్చి పాస్టర్ గా పనిచేస్తున్నాడు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కామారెడ్డి బయలుదేరి వెళ్లారు.

# పేరుకే గవర్నమెంట్ టీచర్....?

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పాల్సిన ఈ పంతులమ్మ గంటలకు కొద్దిగా ఫోన్లో మాట్లాడుతూ వ్యాపారం మీదనే మక్కువ చూపుతూ ఉన్నారు. వైరాలోని (ఎస్ వి ఎస్) పేరుతో ఓ మార్బుల్ షాప్ నిర్వహిస్తూ ఎక్కువ సమయాన్ని షాప్ కి వచ్చిన కస్టమర్లతోని అక్కడ ఉన్న సూపర్వైజర్లతోనే మాట్లాడడానికి సమయం మొత్తం కేటాయిస్తే ఇంకా పిల్లలకు చదువు చెప్పడానికి టైం ఏం సరిపోతుంది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఈ పంతులమ్మ పాఠశాలకు మాత్రం రిజిస్టర్లో సంతకం చేయడానికి మాత్రం వస్తున్నట్టు అనిపిస్తుంది తప్ప పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే ఉద్దేశంతో రావడం లేదని ఇక్కడ గ్రామ ప్రజలు అనుకోవడం వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు దృష్టి సారించి ఉపాధ్యాయురాలు శర్వాణి గత కొన్ని నెలలుగా పరిశీలిస్తే అధికారులే బిత్తర పోయేలా కాల్ లిస్ట్ ఉంటాయని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. తగు విచారణ చేసి సంబంధిత అధికారులు తకు చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లల తల్లిదండ్రులు కోరడం జరిగినది.

# ప్రముఖ వ్యాపారి షేక్ భాషా హఠాన్మరణం

## తల్లాడలో విషాదం...

*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ప్రముఖ మద్యం వ్యాపారి షేక్ భాషా (63) బుధవారం ఉదయం గం. 5.00లకు గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. మద్యం వ్యాపారిగా, రియల్ ఎస్టేట్ రంగంలో కూడా ఎంతో గుర్తింపు పొందిన భాషా మండల ప్రజల హృదయాల్లో



చెరగని ముద్ర వేసుకున్నారు. ఆరంభంలో వామపక్ష భావాలు ఉన్నా, క్రమేణా అన్ని పార్టీల నాయకులతో కలిసి మెలిసి ఉండేవారు. మిత్రులు, బంధువులు ఆయన పార్థీవదేహాన్ని ప్రత్యేక వాహనంలో చింతకాని మండలం, కొదుమూరుకు తీసుకువెళ్ళే సమయంలో బాణాసంచా కాల్చి విషాదంలో మునిగారు. భాషాను కడసారి చూడటం కోసం వందల సంఖ్యలో ప్రజలు తరలిరాగా, వీడ్కోలు సమయంలో పెరిక నాగేశ్వరరావు, ప్రభాకర్, సుధానాయుడు, షేక్ మస్తాన్, షేక్ మెహరాజ్, షేక్ చాంద, వజీర్, పసుమర్తి పుల్లయ్య, షేక్ నన్నేసాహెబ్,కొమ్మినేని ప్రభాకర్‌రావు, కొమ్మినేని విద్యాసాగర్‌రావు, బెల్లంకొండ ఆంజనేయులు, రాము, భాషా సోదరులు పాల్గొన్నారు.

**నామినేషన్ వేయకుండానే కానరాని లోకాలు**





*వెళ్ళిన భాషా...*

ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కాని ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించగా, తల్లాడ మేజర్ పంచాయితీ బిసికు కేటాయించగా రాజకీయాలకు దూరంగా ఉండే భాషా ఒక్కసారే పంచాయితీకి పోటీచేయాలనే తన కల గుండెపోటుతో కానరాని లోకాలకు వెళ్ళిపోవడంతో అతడి మిత్రులు, సహచరులు విషాదంలో ఉన్నారు. పంచాయితీ ఎన్నికల్లో పోటీచేయాలనే తన లక్ష్యాన్ని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లడం, వారు కూడా స్థానిక నాయకులతో మాట్లాడుకుని, ఏర్పాట్లు చేస్తామని చెప్పడంతో ఎలాగైనా పోటీచేయాలనే సిద్ధమవ్వగా కోర్టు నెల రోజుల పాటు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

***45 సంవత్సరాల క్రితం వలస వచ్చిన భాషా..***

45 సంవత్సరాల క్రితం తల్లాడకు వలస వచ్చి దుర్భర జీవితం గడిపిన భాషా క్రమేణా వ్యాపారాలపై పట్టు సాధించి, దైనందిన జీవితం గడిపే పరిస్థితికి వచ్చిన సాదాసీదాగానే ఉన్నారు తప్పా ఎలాంటి ఆడంబరాలకు దూరంగా ఉండటంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పవచ్చు.విచిత్రమేమిటంటే నాడు శిథిలావస్థలో ఉన్న ఇంట్లో తన జీవితాన్ని ఆరంభించి, నేడు కోట్లరూపాయలతో నిర్మించిన ఇల్లు విలాసంగా ఉన్నా ఆయన జీవిత శైలి మాత్రం సాదాసీదాగానే సాగిందని చెప్పవచ్చు. ఆయన మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తే అయినా హిందు పండుగలను సోదరభావంతో కలిసి మెలిసి జరుపుకునే వారు. వినాయకచవితి పండుగకే ముందు విగ్రహం విరాళంగా ఇచ్చేవారని, 40 సంవత్సరాలు అతనితో కలిసి ప్రయాణించిన పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయ్) కంట తడి పెట్టారు. తన వ్యాపారాల్లో ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో వారు భాషా మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా భాషా హఠాన్మరణం అటు కుటుంబానికి, ఇటు స్నేహితులకు తీరని విషాదాన్ని మిగిల్చిందనడంలో సందేహం లేదు.

***ఛత్తీస్‌ఘడ్ పిసిసి అధ్యక్షుడు నివాళులు..***

భాషా మరణవార్త తెలియగానే ఛత్తీస్‌ఘడ్ పిసిసి అధ్యక్షుడు సత్తార్ అలీ హుటాహుటిన వచ్చి భాషా పార్థీవదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్తార్ అలీతో భాషాకు సుదీర్ఘ కాలం నుండి స్నేహభావం ఉండటంతో భాషా మరణాన్ని జీర్ణించుకలేక కంట తడి పెట్టారు.

***సిపిఎం నాయకుల నివాళులు...***

భాషా పార్థీవదేహంపై సిపిఎం నాయకులు తాతా భాస్కరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, గుంటుపల్లి వెంకటయ్య, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్ జెండా కప్పి నివాళులర్పించారు.

## గ్రంథాలయానికి రూ.20వేలు ఆర్థిక సాయం

*కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :*



కామేపల్లి మండల కేంద్రం తో పాటు పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం లైబ్రరీ పుస్తకాల కొరకు ఎన్ఆర్ఐ ధారావత్ మోహన్ నాయక్ రూ.20 వేలు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు.మంచి మనస్సు తో ఆస్ట్రేలియా ఎన్ ఆర్ ఐ ధారావత్ మోహన్ నాయక్ అట్టి డబ్బులను వితరణగా అందజేశారు.ఈ కార్యక్ర మంలో పొన్నెకల్లు హెచ్ఎం ఎన్.కోటేశ్వ రమ్మ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందించాలి

*. క్యోణిజర్ల అక్టోబర్ 15 ప్రభాత వార్త :*



హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందేలా కృషి చేయాలని స్థానిక కొణిజర్ల ఎంపీడీఓ ఉపేంద్రయ్య ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందికి ఆదేశించారు. ఎంపీడీఓ ఉపేంద్రయ్య అమ్మపాలెంలో గల ఎంజెపీటీ బాలుర హాస్పిటల్ ను బుధవారం తనిఖీ చేసారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి, విద్యా తదితర సౌకర్యాలను ఇంచార్జి ప్రిన్సిపాల్ రంజిత్ ను అడిగి తెలుసుకొని, హాస్టల్ నందు గల వంటశాల, స్టోర్ రూమ్, బాత్రూం, పడక గదులు, భోజనం,త్రాగునీటి,ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొన్నారు. హాస్టల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, భోజనం,వసతి సౌకర్యాలు అందేలా కృషి చేయాలని ఆదేశించి, వారి ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా తీర్చి దిద్దే గురు తర బాధ్యత అధ్యాపకులదేనని గుర్తెరిగి ఆ దిశగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్ నిర్మల, అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతదేహం లభ్యం

*..పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



స్థానిక పాల్వంచ శ్రీనివాస్ నగర్ కాలనీ సమీపంలో ఓ మోరి కింద అనుమానాస్పద స్థితిలో మహిళా మృతదేహం లభ్యమైంది. సానుకూల కథనం ప్రకారం... సదరు మహిళా బంజారా కాలనీకి చెందిన షేక్ మహబూబి గా గుర్తించారు. ఆ మహిళ ను చంపి మోరీ కింద పడేసి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. పోలీసులు ఆ మృతదేహాన్ని మోరీ కింద నుంచి తీసి పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాల్వంచ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ ఆత్మహత్య యత్నం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ గడ్డి మందు సేవించి బుధవారం ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. తన కూతురిని 3 సంవత్సరాలుగా ఒక యువకుడు ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, పెళ్లి ప్రస్తావన తీసుకురాగా అతడు నిరాకరించగా, మానస్థాపానికి గురై గడ్డి మందు సేవించింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## నేరాలు-దారుణాలు

### చోరి సొత్తు రికవరీ



*చర్ల,అక్టోబర్ 15,( ప్రభాతవార్త )*

మండల పరిధిలో గొమ్ముగూడెం పంచాయతీలోని గాంధీనగరం గ్రామంలో ఈ నెల 10వ తేదిన ఓ ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది.బాధిత వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసిన సి.ఐ రాజువర్మ దర్యాప్తు ను వేగవంతం చేసి వారంరోజుల్లోనే నిందుతున్ని పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నిందుతుడు ప్రేమ్ చంద్ నుండి 7.8లక్షల రూపాయల విలువ చేసే బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని చోరీ జరిగిన వారంరోజుల్లో కేసును చేదించిన సిఐ రాజు వర్మ ఎస్.ఐలు నర్సిరెడ్డి కేశవ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### 23 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

*పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవా*



విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లై అధికారులు దాడి చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పెనుబల్లి మండల కేంద్రానికి చెందిన మహిళ ఇంటిలో అక్రమంగా నిల్వ చేశారన్న విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని బుధవారం రేషన్ షాపుకు తరలించి సివిల్ సప్లై అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ యాదయ్య, సివిల్ సప్లై ఆర్ఐలు నరేష్ పాల్గొన్నారు.

### దొంగతనం కేసులోఆరు నెలల జైలు శిక్ష

*మణుగూరు ,(ప్రభాతవార్త, అక్టోబర్15:*

మణుగూరు పట్టణంలో జరిగిన దొంగతన కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మణుగూరు కు చెందిన కే.సమ్మయ్య 2017 మార్చి 8న మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతను ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు తలుపులు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, ఒక సెల్‌ఫోన్ చోరీ కి గురి అయినట్లు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన అప్పటి ఏఎస్ఐ జి.రాంబాబు ప్రాథమిక దర్యాప్తు జరిపి కేసును ఎస్ఐ కుమార్‌స్వామికి అప్పగించారు. తదుపరి విచారణలో పోలీసులు నిందితులైన శివరాత్రి సంతోష్, బత్తుల నరసింహారావులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ పూర్తిచేసిన ఎస్ఐ కుమార్‌స్వామి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా ఎనిమిది మంది సాక్షులను విచారించిన కోర్టు, నిందితుడు బత్తుల నరసింహారావుపై నేరం రుజువైందని తేల్చి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. మొదటి నిందితుడు శివరాత్రి సంతోష్ విచారణలో ఉండగానే మరణించినట్లు కోర్టు నమోదు చేసింది. ఈ కేసులో దొంగతనానికి పాల్పడిన వస్తువులను తన వద్ద ఉంచుకున్నందుకు బత్తుల నరసింహారావుకు కోర్టు శిక్ష విధించింది.ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ లావణ్య వాదించగా, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు విచారణలో సహకరించారు.

### ముచ్చర్ల అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు

*కామేపల్లి,అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల1 అంగ న్వాడి కేంద్రంలో గర్భిణీ మహిళలకు బుధవారం సాంప్రదాయ బద్ధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఐసిడిఎస్ సేవలను గర్భిణీలు, తల్లులు,పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి, ఏఎన్ఎం లు అరుణ,మీనా,అంగన్వాడి టీచర్లు ఆది లక్ష్మి ,పద్మ,జానకి,బసవ మ్మ,ఆయా వలీమా,ఆశా కార్యకర్త,జానకి తల్లులు పాల్గొన్నారు.

# గిరిజన యువత వృత్యంతర శిక్షణలు నేర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**



భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో స్థిరపడి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ ద్వారా అందిస్తున్న వివిధ రకాల వృత్యంతర శిక్షణలు నేర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది. కుటుంబాన్ని పోషించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో జోనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కాలేజ్ టి ఎస్ ఆర్ టి సి వరంగల్ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు ఎంపికై ఈనెల 22 నుండి నెల రోజులపాటు శిక్షణకు వెళుతున్న గిరిజన యువకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులకు కొన్ని సూచనలు ఇస్తూ డ్రైవింగ్ శిక్షణ తీసుకునే యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి నైపుణ్యాలు పెంపొందించుకొని పూర్తిస్థాయిలో శిక్షణతో పాటు వాహనాలకు సంబంధించిన మరమ్మత్తులు కూడా నేర్చుకోవాలని అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలగా కష్టపడి శిక్షణ తీసుకొని జీవితంలో స్థిరపడాలని, ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు సిగ్నల్ సింబల్స్, క్రాసింగ్, చాలా స్పీడ్ గా డ్రైవింగ్ చేయడం వంటివి చేయకూడదని, డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటున్న యువకులు తన వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు ప్రజల యొక్క జాగ్రత్తలు కూడా పాటించాలని అన్నారు. మీరు తీసుకుంటున్న ఈ శిక్షణ గురించి మీ సహచరులకు కూడా తెలియజేసి వారు కూడా ఇటువంటి వృత్యంత శిక్షణలు తీసుకొనే విధంగా వారికి అవగాహన కలిగించాలని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగ గిరిజన యువతి యువకులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు దృష్టిసారించకుండా ఐటీడీఏ ద్వారా అందించే వివిధ రకాల శిక్షణలు తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు**



బూర్గంపహాడ్ ,అక్టోబర్ 16, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తలపెట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని బీసీలందరూ పాల్గొని బందును విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు కోరారు. 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బందుకు సంఘీభావం తెలుపుతూ బూర్గంపహాడ్ మండలంలో బుధవారం నిరసన కార్యక్రమాలు చేశారు. బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీసీ జేఏసీ, ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బందును విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించాలని కోరారు. బీసీ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఎమర్జెన్సీ మెడికల్ షాపులు మినహాయించి, కాలేజీలు స్కూల్లు, హోటల్స్ ,కిరణా దుకాణాలు స్వచ్ఛందంగా బందు చేసి మద్దతుగా సంఘీభావం తెలపా లని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్ పై కోర్టు స్టే ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అన్ని బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సృజనకు ఘన సన్మానం



బూర్గంపహాడ్ ,అక్టోబర్ 16, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రం లో గల పాండవులు బస్తికి చెందిన మేక సృజన రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుట్ బాల్ జట్టుకు ఎంపికయినా సందర్భంగా బూర్గంపహాడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణా రెడ్డి ఆధ్వర్యంలో మేక సృజన ని బుధవారం శాలువాతో సత్కరించి పూల బొకే అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి చదువుతోపాటు క్రీడలోను రాణించడం నేటి యువతకు ఆదర్శనీయమని ఆమెను కొనియాడారు. రాష్ట్రస్థాయిలో ఆడి మండలానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో దేశం తరఫున ఆడి రాష్ట్రానికి జిల్లాకు మండలానికి మంచి పేరు గుర్తింపు తేవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహా రావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ బొల్లు రవి, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వర రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ బానోత్ శ్రీను, బొల్లు సాంబ శివ రావు, చెన్నం రవి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కెవిరమణ, తోకల శ్రీను కొమ్ము రమణ, జక్కం శ్రీను, బర్ల సత్యనారాయణ, సోషల్ మీడియా అధ్యక్షులు గంగపురి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**- టిఏజిఎస్ మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు**



దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఆదివాసిలు సాగుచేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణా ఆదివాసి గిరిజన సన్నఘ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సరియం. కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్ణశాల గ్రామపంచాయతీ పెదబండి రేవులో పోడుసాగుదారుల సమావేశం పాయం. హరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సరియం. కోటేశ్వరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పెదబండిరేవు ఆదివాసి సాగుదారులకు కొందరికి హక్కు పత్రాలు చేయగా మరో 15 మందికి సర్వే సేసి హక్కుపత్రాలు ఇవ్వలేదని దానివల్ల పోడు సాగుదారులకు ప్రభుత్వం నుండి రైతుబందు, ఇతర సహాయాలు అందడం లేదని, అన్నారు. గతంలో సాగులో ఉన్న పోడు భూములనే సాగు చేసుకోవాలని కొత్తగా పోడు నరక వద్దని పోడు సాగుదారులకు హితఉ పలికారు. పోడు సాగుదారులందరూ ఐక్యంతో ఒక పత్రాలు సాధించేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి మ్నర్మ. చంద్రయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే భూములన్నిటికీ పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. పెద్ద బండి రేవు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు ఒకటిలో సాగు చేస్తున్న ఆదివాసి గిరిజనులకు రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాగే ఖాదర్ బాబు, అటవీ హక్కుల కమిటీ చైర్మన్ సోయం వీర్రాజు సభ్యులు సోయం కనకారావు, కాకా సారయ్య సోయం గోపాలరావు, పాయం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# షాపుల వేలం పాట

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

శ్రీ ద్వారక జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలంలో ఈ కార్యక్రమంలో ఈనెల 22 నుంచి వచ్చె సంవత్సరం అక్టోబర్ 22 వరకు ఒక సంవత్సరం పాటు పూజ సామాగ్రి షాపుల వేలంపాట కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వేలం కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. నమోదు చేసుకోవల్సిన వారు శుక్రవారం ఉదయం 11 గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.




# పనికిరాని భవనాలను గిరిజనుల సమాచారం కొరకు పునఃరుద్ధరణ చేయండి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

భద్రాచలం,ప్రభాతవార్త :



ఐటీడీఏ ప్రాంగణంలోని నిరూపయోగంగా ఉన్న భవనాలు ప్రస్తుతం వినియోగంలో ఉన్న భవనాలలో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కల్చర్, గిరిజనులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంబంధించిన పూర్తి సమాచారం మహిళలకు వివిధ రంగాలలో శిక్షణలు అందించడానికి అనుకూలంగా ఈ భవనాలలో సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నాడు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ఎన్ ఆర్ సి, నాయకపాడు మాస్కులు తయారీ కేంద్రం, పి ఎమ్ ఆర్ సి గదులు, గిరిజన భవనం మరియు భద్రాచలం పట్టణంలోని గిరి బజారును ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ఖాళీగా ఉన్న భవనాలలో గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు, గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు, గిరిజన మహిళలకు ఆ పథకాలకు సంబంధించిన శిక్షణలు అందించే విధంగా ప్రణాళికల రూపొందించాలని అలాగే మలేరియా కార్యాలయంలో ఖాళీగా ఉన్న భవనంలో డ్రగ్స్టోర్ కు సంబంధించిన ప్రతి మందులు భద్రపరచడానికి ర్యాకులు ఏర్పాటు చేయాలని, పీఎంఆర్సి భవనంలో ఖాళీ గదులలో పౌల్ట్రీ మరియు వ్యవసాయం ఇతర పథకాలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ప్లెక్సీల రూపంలో వేయించి వాటికి సంబంధించిన పూర్తి సమాచారం గిరిజనులకు అర్థమయ్యే విధంగా ముఖ్యంగా మహిళలకు శిక్షణలు అందించాలని, గిరిజన భవనంలో సభలు, సమావేశాలు జరుపుకోవాలని పూర్తిస్థాయిలో సౌకర్యాలు కూలర్లు, సీలింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఎన్ ఆర్ సి లో గిరిజన మహిళలకు సిరికల్చర్ యూనిట్ కు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణలు అందించాలని అన్నారు. జిసిసి ద్వారా నడపబడుతున్న గిరి బజార్ లో అమ్మకాలు జరిపే వస్తువులు మార్కెట్ కంటే తక్కువలో దొరుకుతాయని వస్తువులు మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేయడానికి వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు గిరి బజార్లో ఏర్పాటు చేయాలని, గిరిజనుల నుండి సేకరించే అటవీ ఫలాలు మధ్య దళారులు పాలు కాకుండా జిసిసి వారు కొనుగోలు చేయాలని అన్నారు. వినియోగంలో ఉన్నవి మరియు ఖాళీగా ఉన్న భవనాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు ఈ నెల 31 నాటికి అందజేయాలని నవంబర్ డిసెంబర్ మాసంలో పనులు ప్రారంభించి ముక్కోటి నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చూడాలని ఐటీసీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఐటీసీ చీఫ్ మేనేజర్ చెంగల్ రావు, ఏసిఎంఓ రమేష్, డిఎంజిసిసి సమ్మయ్య, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రాజధానికి వెళ్లిన 37 మంది స్టూడెంట్స్...

**- రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన జిల్లా విద్యార్థులు..**

**- అభినందనలు తెలిపిన కలెక్టర్, డిఈఓ**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట విద్యార్థులు,ఉపాధ్యాయులు మొత్తం 37 మంది ఈరోజు సికింద్రాబాద్ లోని బొల్లారం లో గల రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. అక్టోబర్ 15 అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని ఇన్నోవేటివ్ ఐడియా మీద ఆన్లైన్ లో అప్లై చేయుటకు, రెండు ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ చేయుటకు వారికి అవకాశం లభించింది. ఇన్నోవేటివ్ ఫ్రూట్ కలెక్షన్ మెథడ్ మరియు బ్లైండ్ మాన్స్ స్టిక్ అనే రెండు ప్రాజెక్ట్స్ ను శృతి కీర్తన,లహరి,చరణ్, పవన్ చైతన్య, హర్ష అనే విద్యార్థులు ప్రాజెక్ట్స్ కు ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భంగా మొత్తం 37 మందికి సందర్శన కు అవకాశం లభించింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా విద్యా శాఖ అధికారిని నాగలక్ష్మీ అభినందించారు. ఈ సందర్శన లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనందకుమార్,శంకర్ మహాదేవన్, బి వెంకటేశ్వర్ రావు, జయరాం, మోతిలాల్, బాలు,పద్మ4, సుశీల, ప్రమీల రాణి, విద్యార్థులు మొత్తం 37 మంది సందర్శించారు.

## బొగ్గు ఉత్పత్తి లో 100 టన్నులే లక్ష్యం...

**- స్థిరమైన వృద్ధి సాధించటం కోసం మేధోమధన కార్యక్రమం**



కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్ల తో సింగరేణి సంస్థ డైరెక్టర్లు, పదవీవిరమణ పొందిన డైరెక్టర్ల చే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో బుధవారం జిఎం ( సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేధోమధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగంలో ఉన్న పోటీ ని తట్టుకుని భవిష్యత్తులో 100ఎంటి బొగ్గు ఉత్పత్తి సాధించటానికి, బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీవిరమణ పొందిన డైరెక్టర్ల మరియు జనరల్ మేనేజర్ల అనుభవాలు మరియు సలహాలు ఎంతో ముఖ్యం అని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ , ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ మరియు సౌర విద్యుత్ ఉత్పత్తి , సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరెక్టర్, జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరెక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైన లక్ష్య సాధన కోసం, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకోవలసిన చర్యలగురించి మరియు సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరెక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరెక్టర్(ఈ ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరెక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు రుద్రంపూర్ హై స్కూల్ విద్యార్థి..

రుద్రంపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువు లో ఈ నెల 16,17, 18 తేదీలలో జరగబోవు 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల నందు వాలీబాల్ క్రీడలో పాల్గొనుచున్న జడ్పీహెచ్ఎస్ రుద్రంపూర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థి ఎస్.వినయ వర్మ ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాలాజీ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు గూడెల్లి యాకయ్య, రజాక్ , ఎక్స్ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, తోటరాజు, మాజీ సర్పంచ్ గుమ్మడిసాగర్ , సంకు బావన అనుదీప్, అబ్దుల్ ఉమర్, నిమ్మల రాజేశ్వరరావు, నిమ్మల సాగర్, ఇళ్ల పరమేష్, బాచిరెడ్డి, బావు సతీష్, గూడెల్లి ముఖేష్, మొదలగువారు అభినందించారు.

## జిల్లా అధ్యక్షుడు పోటీలో ఎడవల్లి కృ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాంకి అప్లికేషన్ అందజేత

కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాట్ చేసిన సమావేశం కి ముఖ్య అతిధులుగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ జాన్సన్ అబ్రహాం (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ), పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి,,డిసిసి అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ ఛైర్మెన్ పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది. ఎడవల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశాను అధికారంలో లేనప్పుడు అధికార బి.ఆర్.యస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన నా పై ఎన్ని కేసులు పెట్టిన బయటపడకుండా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాను,ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాను,అనేకమైన ధర్నాలు,రాస్తా రోకోలు భారీగా నాయకులను,కార్యకర్తను కూడగట్టుకొని చేశాను అనేక దీక్ష కార్యక్రమాలు ఏర్పాట్ చేశాను బి.ఆర్.యస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా వారి గుండెల్లో నిద్రపోయాను,వారు అనాడు నామీద దాదాపు పది కేసులు నమోదు చేయగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను,సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించి ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి పది లక్షల రూపాయలు అందజేశాను,రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కి నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి కార్యక్రమము విజయవంతం అవడంలో నావంతు కృషి చేశాను,హుజూర్ నగర్,మునుగోడు ఉప ఎన్నికలలో అబ్జర్వర్గా వెళ్లి నెల రోజులు అక్కడే ఉండి బి.ఆర్.యస్ పార్టీకి చెమటలు పట్టే విధంగా క్యాంపింగ్ నిర్వహించాను,జిల్లా లో పార్లమెంట్ ఎన్నికల్లో అరవై అయిదు వేల ఓట్లు కేవలం కొత్తగూడెం నుండి వేయించడం లో కీలక పాత్ర పోషించాను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఒక్క నియోజకవర్గం లో నాకు అంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతి ఒక్కరితో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి కావున అధిష్టానం నిను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు డిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఎడవల్లి కృష్ణ తెలిపారు.

## చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటి

**- బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డుతున్న మోడీ**

**- 42శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేయొద్దు**

**- 18న జరిగే బంద్‌కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటని, తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బిసిల పట్ల కేంద్రానికున్న వ్యతిరేక వైఖరి బహిర్గతమవుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ అనుబంధ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం బిసిహెచ్ఎస్, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండు సెంటర్లో నిరసన తెలిపారు. కేంద్రం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నరుకు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. చట్టసభలు, అన్నివర్గాల ప్రజలు కూడా విస్తృతంగా మద్దతు తెలిపారని, ఇంత స్పష్టమైన ప్రజాభిప్రాయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. బీసీ వర్గాలకు న్యాయం చేయడంలో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. బీసీల అభ్యున్నతి దేశ ప్రగతికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ లాభనష్టాల కోసం ఆటలు ఆడకూడదని హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లునుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, బీసీల హక్కుల కోసం సిపిఐ మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను రాజకీయంగా విభజించే కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. బిసి జేఏసీ తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బంద్‌ను సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. బందులో అన్ని ప్రజాసంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, భూక్యా శ్రీనివాస్, గుత్తుల సత్యనారాయణ, నాయకులు చింతల రాజు, గుత్తుల శ్రీనివాస్, రాంబాబు, యూసుఫ్, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, ఏ లక్ష్మీనారాయణ, బత్తుల సురేష్, జహీర్, కుసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**- కాకర్ల పశు వైద్యాధికారి డాక్టర్ బద్దులాల్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:

పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని కాకర్ల పశు వైద్యాధికారి బానోతు బద్దులాల్ కోరారు. వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని మాచినేనిపేట, పడమట నర్సాపురం, కాకర్ల, రామచంద్రాపురం గ్రామాల్లో టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల, జూలూరుపాడు పశువైద్యులు డాక్టర్ బద్దులాల్, డాక్టర్ సాయిరాం సందీప్, జేవీవోలు యుగంధర్, లక్ష్మి, వీఏ నరసింహారావు, ఓఎస్ లు నరసింహారావు, అచ్చమ్మ, లక్ష్మీకాంతమ్మ, సంధ్యారాణి, గోపాలమిత్రలు రజనీకాంత్, రామనాథం సిబ్బంది సేవలు అందించారు.

## పట్టణ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

- రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టాం
- రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- రూ.1 కోటి 7 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



పాల్వంచ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

పాల్వంచ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట, మున్సిపల్ కార్యాలయం రోడ్, బీసీఎం రోడ్, ఇందిర కాలనీ, నెహ్రూ నగర్ ప్రాంతాలలో రూ. 1 కోటి 7 లక్షల నిధులతో సీసీ రోడ్లు, సిసి డ్రైన్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రతి బస్తీలో రోడ్లు డ్రైన్ ల నిర్మాణ పనులు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రహదారులు త్రాగునీరు విద్యుత్ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని ఒక్కొక్కటిగా ప్రతి పనిని పూర్తి చేసి తీరుతామని తెలిపారు. పాల్వంచ కొత్తగూడెం మున్సిపాలిటీలు కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నామని కార్పొరేషన్ ఏర్పాటుతో నగరాలకు దీటుగా పాల్వంచ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారా ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు వైయస్ గిరి సీపీఐ, వల్లపు యాకయ్య, గౌస్, రెహమాన్, కరీం, రమేష్, గణేష్, ఆదినారాయణ, పాల్వంచ ఎస్సై, ఎలక్ట్రికల్ ఏ డి ఈ , ఇరిగేషన్ డి ఈ , పట్టణ ఆర్ ఐ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదు

- రిజర్వేషన్లు పెంచడాన్ని మేము బలపరుస్తున్నాం
- ఏసీపీ విష్ణుమూర్తి ఆకస్మిక మరణం బాధించింది
- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. వెంకట్ బుధవారం మండలంలో పర్యటించారు. ముందుగా ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఏసిపి విష్ణుమూర్తి మృతి పట్ల కుటుంబానికి సంతాప, సానుభూతి తెలిపారు. విష్ణుమూర్తి బాల్య మిత్రుడని, గతాన్ని గుర్తు చేసుకొని బాధపడ్డారు. గుండెపోటుతో విష్ణుమూర్తి మృతి చెందిన విషయం మనసును బాధ పెట్టిందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచడానికి భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో ముందుకు వెళుతుండటం మంచి తరుణమని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి జనాభా దామాషా ప్రకారం పక్కా సమాచారం తీసుకున్న తర్వాత పార్లమెంట్ చట్టం చేయవచ్చనే సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉందన్నారు. కానీ దేశంలో ఏ పార్టీ కూడా వ్యతిరేకించినటువంటి సందర్భంలో మీరెందుకు బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ కాకుండా అడ్డుకుంటున్నారని బిజెపి నాయకులను ఆయన ప్రశ్నించారు. బీసీ బిల్లును ఆమోదిస్తున్నామని బీజేపీ చెబుతూనే, చట్టం తీసుకువచ్చే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లకు అనుకూలంగా మాట్లాడుతునే మరో పక్క రిజర్వేషన్ అడ్డుకుంటూ బిజెపి విద్వేషాలని రెచ్చగొడుతుందని అన్నారు. రిజర్వేషన్లు పెంచే దానికి అనుకూలమని, రిజర్వేషన్ల పెంపును మేము బలపరుస్తున్నామని అన్నారు. దేశంలో జీఎస్టీ తీసుకొచ్చిన బిజెపి ఇవాళ ఐదు స్లాపుల నుండి రెండు స్లాబులుగా తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. వాస్తవంగా ఈ దేశ ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొత్తం జీఎస్టీ నే ఎత్తివేయాలని ఆయన అన్నారు. దీంతోపాటు విద్యుత్ రెగ్యులేటరీ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టబోతున్నారని, ఇవాళ దేశంలో ఉన్న విద్యుత్ మొత్తాన్ని ప్రైవేటీకరణ చేయడానికి సామాన్య ప్రజలకు అందుతున్న ఉచిత విద్యుత్తును ప్రజలకు దూరం చేయడానికి బిజెపి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ దేశంలో సంపదగా ఉన్న, రాష్ట్రాల హక్కుగా ఉన్నటువంటి విద్యుత్ ను ఆదానీ, అంబానీలకి అప్పజెప్పడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే ఇవాళ రైతాంగానికి అవసరమైన యూరియా కొరత తీవ్రంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం కావాలనే యూరియా కొరతను సృష్టిస్తుందని ఆరోపించారు. ఈ దేశ సంపదగా ఉన్న భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్రలుకుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని, రైతులు, రైతు కూలీలు సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నరేష్, పార్టీ మండల నాయకులు గార్లపాటి వెంకటి, వలమల్ల చంద్రరావు, బోడ అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ వి.సంతోష్



చండ్రుగొండ ప్రభాతవార్త :

పశువుల్లో సక్రమించే వ్యాధులను నివారించేందుకు వ్యాధి నిరోధక టీకాలు పశువులకు తప్పనిసరిగా వేయించాలని చండ్రుగొండ మండల పశు వైద్యాధికారి డాక్టర్ వి సంతోష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చండ్రుగొండలో పశు వైద్యాధికారి సంతోష్ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పశువుల్లో గాలి కుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు ఈనెల 15వ తేదీ నుంచి నవంబర్ 15వ తేదీ వరకు పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పశువుల్లో ( గెదెల్లో) వ్యాధి లక్షణాలు ఈ రకంగా ఉంటాయన్నారు. నోట్లో, కాళ్ళ డెక్కల మధ్యలో పుండ్లు ఏర్పడటం, నాలుక పై పొర ఊడిపోవడం, నోటి నుండి చొంగ కారుట, పాడిపశువుల్లో పాల దిగుబడి తగ్గిపోవడం, నిశ్శత్తువ అయి పనిచేసే సామర్థ్యం తగ్గిపోవడం, రొప్పుతూ ఉండటం వ్యాధి లక్షణాలు అన్నారు. ఈవ్యాధిని తగ్గించేందుకే పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తమ పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ ఎండి సలీం, ఓఎస్ లు ఈశ్వరయ్య, భీముడు, గోపాల మిత్రులు శ్రీనివాస్, నరేష్, సురేష్, ప్రసాద్, రాము, దాసు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఏపిజె అబ్దుల్ కలాం 94వ జయంతి

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ 11వ భారత రాష్ట్రపతి ఏ.పి.జే. అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేశారు. అతని జీవనశైలిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల దశనుంచే అలవరుచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా

## రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై నిర్లక్ష్యం వీడండి

- యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయండి
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కూనంనేని
- రోడ్ల మరమ్మత్తులు, నిర్మాణంపై దృష్టి సారించాం
- ముర్రేడు వాగుబ్రిడ్జి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

పట్టణ, గ్రామీణ రహదారులు, అంతర్గత రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులను ఇబ్బందులకు గురిచేసే నిర్లక్ష్యాన్ని సహించబోనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను హెచ్చరించారు. పట్టణంలోని ముర్రేడు బ్రిడ్జి రోడ్డులో జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... గత పాలకుల హయాంలో రోడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలవల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడుతోందని, నిర్మాణాల్లో నాణ్యత లోపించి అనతికాలంలోనే రోడ్లు ధ్వంసమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్మించాలని, ఎలాంటి నాణ్యత లోపించినా అధికారుల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల విషయంలో రాజకీయాలు తగవని, సమస్య ఉంటే బాధ్యతగల పౌరులుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ.2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు లగడపాటి రమేష్, దేవరగట్ల రాంబాబు,

## ఆశాల మండల మహాసభ

బోనకల్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నందు బోనకల్ మండలం ఆశా వర్కర్ల మండల మహాసభ రావణ సరోజినీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బోనకల్ మండల సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి హాజరయ్యారు. వీరబాబు మాట్లాడుతూ ఆశాలకి ప్రభుత్వం రోజురోజు కొత్త పనులు అప్పజెప్తుంది కానీ వారి శ్రమ కు తగ్గ జీతాలు ఇవ్వడంలేదని, వీరి జీతాలు 18000గా పెంచాలని,గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, వీరిని పర్మనెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలని, మరణిస్తే వారి కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా యశోద, ఉషాలను, కమిటీ సభ్యులుగా అలివేలు, ప్రమీల, వి.రమాదేవిలను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో అనూష, విజయలక్ష్మి ్మ, నారాయణమ్మ, సైదాబీ, రాణి ,రత్నకుమారి ,కళావతి, జయమ్మ, లీలా కుమారి, లక్ష్మీ ్మ ,విజయ తదితరులు పాల్గొన్నారు.




# కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు

**- సుస్మిత సారధ్యంలో కొనసాగిన విజయాల పరంపర...**

**- మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించిన సుస్మిత జట్టు...**

**- పలువురు అభినందనలు**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 15:




మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు సత్తా చాటారు మండల పరిధిలోనీ రామకృష్ణాపురం సెయింట్ థెరిసా పాఠశాలలో బుదవారం వైభవంగా మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు జ్యోతిప్రజ్వలన చేశారు ఈ మండల స్థాయి క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు, గురుకుల పాఠశాలలు సంబంధించిన విద్యార్థినిలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు కబడ్డీ బాలికల పోటీలో అండర్ 17 బాలికలకు కబడ్డీ మొదటి బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినిలు గార్లపాటి సుస్మిత సారధ్యంలో కబడ్డీ పోటీల్లో విజయం పరంపర కొనసాగించి మొదటి బహుమతిని



సాధించారు రెండో బహుమతి జడ్పిహెచ్ఎస్ లచ్చగూడెం,అదేవిధంగా అండర్ 14 బాలికల కబడ్డీ మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ పందిళ్ళపల్లి, రెండో బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ . ఖో ఖో బాలికలు అండర్ 17 జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, వాలీబాల్ విభాగంలో అండర్ 17 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ రామకృష్ణాపురం, అండర్ 14 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ కోదుమూరు సాధించడం జరిగింది. ఈ పోటీలకు కన్వీనర్ గా స్టీఫెన్ వ్యవహరించరు క్రీడలకు ప్రిన్సిపల్ సంతోష్, మండల సెక్రెటరీ సిహెచ్ కృష్ణయ్య, పీడీలు పూనాటి వెంకటేశ్వర్లు, జి. సైదేశ్వరరావు, వి. కృష్ణారావు, జి. నాగేశ్వరరావు, జి. వెంకటేశ్వర్లు ,ఈశ్వరి ఎం, సుధాకర్ మండలంలోని వివిధ పీడీలు సహాయ సహకారాలు అందించారు. ఈ మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రాణించినటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి అందుకున్న సుస్మిత జట్టును, బాలికల కబడ్డీ జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, పలువురు ప్రముఖులు , మేధావులు,ఉపాధ్యాయులు , ఉపాధ్యాయినీయులు తదితరులు అభినందించారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్‌యు నీట్

బోనకల్, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ పీ జె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నిళిని అబ్దుల్ కలాం చిత్రపటానికిపూలమాలలతో సత్కరించడం జరిగింది. కలాం గురించిఉద్దేశించి శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అక్టోబర్ 15 ,1931 వ తేదీన రామేశ్వరంలో జన్మించారు. ప్రముఖ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త మరియు రాజనీతిజ్ఞుడు 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. భారతదేశ అంతరిక్ష మరియు క్షి పణి కార్యక్రమాలకు ఆయన చేసిన ఘన నియమైన కృషికి ఆయన విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. ఆయనకు "భారతదేశ క్షి పణి మనిషి " మరియు " ప్రజల రాష్ట్రపతి" అనే బిరుదులు లభించాయి. ప్రతి రంగంలోనూ సాంకేతికతను అభివృద్ధి చెందిన దేశంగా ప్రాజెక్టుల ద్వారా 2020 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని ఆయన వహించారు. 2007లో తన పదవీకాలం పూర్తయిన తర్వాత కాలం తన విద్య మరియు ప్రజా పనులను తిరిగి ప్రారంభించారు మరియు ఉపన్యాసాలు రచనల ద్వారా యువతలో నిబగ్నమై ఉన్నాడు అతను అనేక పుస్తకాల రచించారు వాటిలో కొన్ని "ఆత్మకథ" "వింగ్ ఆఫ్ ఫైర్" ఇది చాలామంది భారతీయులను ఉత్తేజపరిచింది. జులై 27, 2015లో ఐఐఎం కళాశాలలో షిల్లాంగ్లో ఉపన్యాసం ఇస్తూ కాలం గారు మరణించారు . యువతకు స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలిచారు జాతీయ అభివృద్ధికి, స్ఫూర్తిని మరియు అంకిత భావాన్ని కలిగి ఉన్న ఉన్నందుకు వారి వారసత్వం సైన్స్ విద్య మరియు జాతీయ పురోధికి ఆయన అంకితభావంతో తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది భారతదేశ క్షి పణి మరియు అణు కార్యక్రమాలతో ఆయన కీలకపాత్ర నుండి అధ్యక్ష పదవి వరకు మరియు మరణించేంతవరకు ఆయన




జీవితం మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ కలాంకి 1981లో పద్మ భూషణ్ ణ్ 1990లో పద్మ విభూషణ్, 1997 లో భారతరత్న అత్యున్నత పౌర పురస్కారలను అందుకున్నారు. ఐక్యరాజ్యసమితి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా నిర్వహించుకోవాలని ప్రకటించింది. తమిళనాడు లో అనేక పురస్కారాలను అందిస్తున్నారు. వారి యొక్క జీవితం యువతరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడటం జరిగింది. ఎ. మోహన్, జి. జోనాతాన్ బాబు, ఎ. రాజేంద్ర కుమార్, పి.లక్షీ ్మకాంతం, డి. పద్మావతి, రామకృష్ణ,యం. రమేష్, యస్. రాజేంద్ర, జి. ప్రీయ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్, అరుణ మరియు విద్యార్థిని




## పోషకాహారమే తల్లి బిడ్డకు పరి పూర్ణ ఆరోగ్యం...

**- తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే వాటిని తీసుకోవాలి...**

**- పోషణ మహోత్సవంలో గోపాల్ రెడ్డి వెల్లడి..**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 15:




పోషకాహారమే తల్లి బిడ్డకు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ఇస్తుందని జిల్లా వెల్ఫేర్ అధికారిని కె రాంగోపాల్ రెడ్డి తెలిపారు మండల కేంద్రమైన చింతకాని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు ,బాలింతలకు శ్రీమంతులు , అన్నప్రసన్న , అక్షరాభ్యాసం వేడుకలు మండల స్థాయిలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నటువంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన సూచించారు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా ఉంటారనే దానిపై ఆయన అవగాహన కల్పించారు అంతేకాకుండా వారంలో మూడు రోజులు ఆకుకూరలు ఒకరోజు మాంసం ప్రతిరోజు ఉదయం సాయంత్రం కోడిగుడ్డు కూరగాయల భోజనం తీసుకోవలన్నారు గర్భాధారణ సమయంలో తీసుకోవలసిన ఆహారం ప్రస్సు అనంతరం సంరక్షణ బిడ్డలకు అందించే పోషకార లోపల పోషక నివారణ ఆరోగ్య పరిరక్షణపై సలహాలు సూచనలు అందించారు అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం ఐరన్ పోలిక్ యాసిడ్ , కాల్షియం ఎంతో అవసరమని అంగన్వాడి కేంద్రాలలో అందించే సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రయోజనాలు సద్వినియోగించుకోవాలన్నారు తల్లిపాలు ఎంతో ప్రాముఖ్యతనీ ఆయన తెలిపారు వయసు పెరుగుతున్న కొంది చిన్న పిల్లలు సరైన ఆహారం సప్లమెంటరీ ఫీడింగ్ టీకా కరణ వ్యక్తిగత పరిశుభ్రత పై మార్గదర్శకాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్,ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు ,మండల వైద్యాధికారి షేక్ అల్తాఫ్, సిడిపిఓ చావా కమల ప్రియ ,అడిషనల్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి , హిమ బిందు, సూపర్వైజర్లు ఎం పద్మావతి, టి విజయలక్ష్మి ్మ ,ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు



పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు స్వీకరణ

**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 15:** మండలంలో ఉన్న రైతు సోదరులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ పథకంద్వారా 2025 26 కింద చింతకాని మండలంలో వ్యవసాయ యాంత్రికరణ పరికరాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ఒక ప్రకటనలో తెలిపారు ఈ పరికరాలలో మాన్యువల్ స్ప్రేయర్లు 230, పవర్ స్ప్రేయర్ 32, పవర్ టిల్లర్ 1, బ్రస్ కట్టర్ 2, పవర్ విడర్ 1, ఈ పరికరాలు అందుబాటులో ఉన్నాయని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు దీనికి గాను 17102025 నుండి 24 10 2025 తేదీ వరకు చింతకాని రైతు వేదికలో దరఖాస్తులు

# మండలంలో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు..

- పనులను పరిశీలిస్తున్న అధికారులు...
- సకాలంలో బిల్లులు చెల్లింపుతో హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిమ్మ లబ్ధిదారులు

**చంద్రుగొండ ప్రభాతవార్త అక్టోబరు 15:**

చంద్రుగొండ మండలంలోని శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల పనులు జరుగుతున్నట్లు మండల ఎంపీడీవో బి. అశోక్ కుమార్ మరియు హౌసింగ్ ఏఈ డి .వినయ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పనులను మిగతా మండలాల కంటే చండుగొండ మండలంలోని శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు నిర్మాణాలు జరిగిన ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు మండలంలోని మొదట విడతగా 968 మంజూరు కాగా ఐ టి డి ఏ ద్వారా ఎస్టీలకు మరో 124 ఇండ్లు కలిపి మొత్తం 1092 ఇందిరమ్మ ఇండ్లు అప్లోడ్ అయినట్లు తెలిపారు అందులోనే 796 ఇండ్లకు ముగ్గుపోయ్యగా వివిధ కారణాలతో 172 ఇండ్లు మొదల పెట్టకపోవడం తోపాటు అప్పట్లో ఎలక్షన్ కోడ్ వల్ల ఐటీడీఏ ద్వారా వచ్చిన ఇండ్లను పనులను ప్రారంభించ లేదన్నారు ఎన్నికలు వాయిదా వేయడం ఎన్నికల కోడ్ తొలగించడంతో వారు కూడా పనులను ప్రారంభించుకోవచ్చు అని తెలిపారు ఇప్పటివరకు మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ ఏఈ వినయ్ 14 గ్రామ పంచాయతీలలో ఎప్పటికప్పుడు తిరుగుచు పనులు జరుగుచున్నిండ్లను పరిశీలిస్తూ ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తూ బిల్లులు చెల్లించడంతో లబ్బిదారులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వినయ్అన్నారు మండలంలోని టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఒక్కటి రెండు తప్ప..... దాదాపుమండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుంది అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల పనులను ఎంత వేగవంతంతో చేస్తున్నారో అదే రీతిలో బిల్లులు కూడా లబ్ధిదారు ఖాతాలో వేయిస్తున్నామన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్బిదారులకు నాలుగు దఫాలుగా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. ఒకటి.. బేస్మెంట్ లెవెల్ రెండవది గోడలు వరకు మూడవది స్లాబ్. నాలుగోది ఇల్లు పూర్తయిన తర్వాత...... చెల్లిస్తామన్నారు ఇప్పటివరకు మండలంలో బేస్మెంట్ లెవెల్...... 731...ఆర్ ఎల్ లెవెల్ 456 ఆర్ సి లెవెల్ 205 నిర్మాణాలు జర700 ఇండ్లకు గాను లక్ష రూపాయలు చొప్పున మొదట విడత జమ చేయడం జరిగిందన్నారు ఆర్ ఎల్ లెవెల్ బిల్లులు 450 ఇండ్లకు గాను 400 ఇండ్లకు పైగా చెల్లించాము అన్నారు అదేవిధంగా ఆర్ సి లెవెల్ 193 కి100 ఇండ్లకు పైగా బిల్లులు చెల్లించమన్నారు మండలంలోని బెండలపాడు గ్రామానికి చెందిన పఠాన్ సాదిక బేగం అనే లబ్దారుని ఇల్లు పూర్తి కావడంతో పూర్తి బిల్లు కూడా చెల్లించడం జరిగిందన్నారుఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు ను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మించుకోవాలన్నారు మండలంలోని ఇందిరమ్మ ఇళ్లకు గతంలో లబ్బి దారుడు ఇచ్చిన బ్యాంక్



ఖాతాలో జామ కాగా ప్రస్తుతం ఆధార్ నెంబర్ తో బిల్లులు జమ అవుతున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు పడ్డాయా లేదా అని తెలుసుకోవాలి అంటే ఎవరి గ్రామ పంచాయితీలో వారే కార్యదర్శులను ఆధార్ కార్డు తో లబ్బిదారుడు సంప్రదిస్తే ఏ బ్యాంకు ఖాతాలో జమ అయినయో తెలియజేస్తారు అని తెలిపారు.

- కలలో కూడా అనుకోలేదు ఇల్లు కడతామని..
- ఇందిరమ్మ ఇండ్ల లభ్యధారు పటాన్ సాధిక బేగం



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదోడి కల నెరవేరుస్తాము అని చెప్పిన కాంగ్రెస్ అన్నట్లుగానే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి కట్టించిపేదోడి కల ..... నెరవేర్చింది అనటానికి ఉదాహరణ మా కుటుంబమే.... మాది నిరుపేద కుటుంబం కుటుంబం పూట గడవడమే కష్టతరంగా ఉంది పూరి గుడిసెలో జీవనం సాగిస్తున్న మేము ఇల్లు కడతాము అని కలలో కూడా ఊహించలేదు అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు మా...కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి మా కుటుంబం మొత్తం ఉంటుంది అని పటాన్. సాదిక బేగం. అన్నారు ఇల్లు నిర్మాణంలో కూడా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బిల్లులు కూడా చెల్లించారు అన్నారు మండలంలోని మొదటిగా మా ఇల్లు పని పూర్తి కావడంతో అధికారులు ఫైనల్ బిల్ కుఫోటో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసి బిల్లు కూడా మరో పది రోజుల్లో తీసుకో బోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే జారే అన్న కూడా జీవితాంతం రుణపడి ఉంటాము అంటూ హర్షం వ్యక్తం చేశారు.



# ఆఖరి మజిలీకి... అన్నీ కష్టాలే..



- వైకుంఠధామం చుట్టూ నీళ్లు..
- ముళ్ళకంగోపాలకుంట శిఖంలో నిర్మాణమే కారణం
- నరసాపురంలో అంత్యక్రియలకు నానాకష్టాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:**



ఆఖరి మజిలీలో అంతిమ కష్టాలు ఉండకూడదనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతి పల్లెలోనూ వైకుంఠధామాలను నిర్మించింది.. చనిపోయిన వ్యక్తిని గౌరవప్రదంగా సాగనంపాలని, అంత్యక్రియలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదనే ఉద్దేశంతో సకల సౌకర్యాలతో వైకుంఠధామాల నిర్మాణానికి పూనుకుంది. ఉపాధిహామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో వీటి నిర్మాణాలను చేపట్టారు. ఒక్కో నిర్మాణానికి రూ.12.60 లక్షలు ఖర్చు చేయగా పనులను అప్పటి గ్రామ ప్రజాప్రతినిధులకే చేపట్టారు. అయితే చాలాచోట్ల వీటిని చెరువు శిఖం భూముల్లో నిర్మించడంతో వర్షాలకు నీటమునిగాయి. కొన్నింటికి వెళ్లేందుకు దారి సౌకర్యం సరిగా లేకపోవడంతో పాటు నాసిరకంగా పనులు చేయడంతో వర్షాలకు కూలిపోయాయి. ఇందుకు చక్కటి ఉదాహరణగా మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామపంచాయతీలో నిర్మించిన వైకుంఠధామం నిర్మాణాన్ని చెప్పుకోవచ్చు.. ఆనాటి అధికారులు, ప్రజా ప్రతినిధుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నర్సాపురం వైకుంఠధామం నిలుస్తోంది. గ్రామ సమీపంలోని గోపాలకుంట చెరువు శిఖం భూమిలో వైకుంఠధామాన్ని నిర్మించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 12 లక్షల ఖర్చు చేసి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. కానీ ఏం లాభం, వైకుంఠధామం నిర్మించిన నాటి నుంచి ఉపయోగం లేకుండా పోయింది. ప్రతి ఏటా వర్షాకాలంలో గోపాలకుంట చెరువు నిండుగా నీటితో నిండుతోంది. దీని కారణంగా వైకుంఠధామం ప్రాంతం మొత్తం నీట మునుగుతుంది. చుట్టూ ముళ్ళ చెట్లు ఏపుగా ఎదుగుతాయి. చెరువు సమీపం వద్దకు వెళ్లడానికి దారి కూడా ఉండదు. దీంతో గ్రామంలో మనిషి మృతి చెందితే భౌతికకాయానికి అంతిమ సంస్కారాలు చేయాలంటే ఆరడుగుల జాగా లేకుండా పోయింది. వైకుంఠధామం వద్దకు వెళ్లలేక, వేరే చోట కార్యక్రమాలు చేసేందుకు స్థలం లేక నరసాపురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం నరసాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ అకస్మాత్తుగా కన్నుమూసింది. ఆమె భౌతిక గాయానికి బంధువులు దహన సంస్కారాలు చేసేందుకు పడిన బాధలు వర్ణనాతీతం. చెరువులో ఉన్న వైకుంఠధామం వద్దకు వెళ్లలేక గుట్టపక్కన ఉన్న కొద్దిపాటి ప్రభుత్వ ఖాళీ జాగాలో కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దీన్ని కొందరు అడ్డుకోవడంతో పేర్చిన కట్టెలను కూడా తీసి మళ్లీ వేరే చోటకు మార్చుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఈ సంఘటన గ్రామస్తులను కలచివేసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో ఉన్న వైకుంఠధామాలను పరిశీలించి, అంతిమకార్యాలకు అడ్డంకులు లేకుండా, కనీస వసతులు ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని

# రంగాలలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా...

- తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ తప్పక పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**




రానున్న దశాబ్దాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ మరియు పర్యావరణ పరిరక్షణ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం"తెలంగాణ రైజింగ్ విజన్ 2047" డాక్యుమెంట్‌ను రూపొందిస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో జిల్లా లోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ విజన్ పత్రం భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రజల సూచనలు, సలహాలు, అభిప్రాయాలను సమగ్రంగా చేర్చే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సిటిజన్ సర్వేను ప్రారంభించిందని, ఈ సర్వే అక్టోబర్ 10 నుండి ప్రారంభమై ఈ నెల 25 వరకు కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, ఎన్.ఆర్.ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొని తమ విలువైన సూచనలు అందించాల్సిందిగా సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి వచ్చే ప్రజా అభిప్రాయాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు దిశానిర్దేశం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖాధికారులు తమ కార్యాలయాలలో సర్వే లింక్ మరియు క్యూఆర్ కోడ్ ను స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం అన్ని ఉద్యోగులు ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ అన్నారు.

# డీసీసీ రేసులో కంచర్ల...

- అబ్జర్వర్‌కు దరఖాస్తు అందజేత
- సీనియర్ నాయకుడికి పదవి దక్కేనా...

**కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ), పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి,,డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ ఛైర్మెన్ పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పి ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది. 31 సంవత్సరాలు 1969 నుంచి 2000 వరకు ఉచితంగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంజి రోడ్ లో ఉన్న తన భవనాన్ని ఎలాంటి అద్దె లేకుండా ఇచ్చామని చెప్పారు. పార్టీ తనకు అధ్యక్ష పదవి ఇస్తే పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని, పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు. రాజకీయంగా అపార అనుభవం ఉందని చెప్పారు. ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్తానని చెప్పారు.

# కలెక్టర్‌ను కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే

**ఖమ్మం అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



భద్రాచలం శాసనసభ్యులు తెల్లాం వెంకట్రావ్ బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను , పలు అభివృద్ధి పనుల పై కలెక్టర్ తో భద్రాచలం శాసనసభ్యులు తెల్లాం వెంకట్రావ్ చర్చించారు.

# ఉచిత శిశు హృదయ స్క్రీనింగ్ క్యాంపు గ్రాండ్ సక్సెస్..

- వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన గుండె జబ్బు చిన్నారులు..
- ఐఏపి ఆధ్వర్యంలో ఏఐజి హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో కొనసాగిన శిబిరం..
- పలువురు చిన్నారుల్లో గుండె జబ్బులను గుర్తించిన వైద్య నిపుణులు..
- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..
- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

## డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి





**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 15(ప్రభాతవార్త) :**

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ ఐఏపి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్స్ చిన్నపిల్లల గుండె జబ్బుల విభాగం వైద్య నిపుణులు బుధవారం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో నిర్వహించిన చిన్నారుల హృదయ సంబంధ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఐఏపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి ఆధ్వర్యంలో ఐ ఏ పి ఖమ్మం జిల్లా కమిటీ బాధ్యులు డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ సాయి భార్గవ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ హాస్పిటల్ కి చెందిన చిన్నారుల గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ చిన్న స్వామి రెడ్డి, డాక్టర్ లింగస్వామి ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా గుండె జబ్బులకు సంబంధించి 2డి ఎకో తోపాటు కన్సల్టెన్సీని ఉచితంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100 మంది గుండె సంబంధిత బాధితులైన చిన్నారులు క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.... చిన్నారుల్లో గుండెలో పుట్టుకతో వచ్చే లోపాలు లేదా పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు వివిధ కారణాలతో సంక్రమిస్తాయని అన్నారు. ఇది పుట్టినప్పుడు ఉంటుంది మరియు పుట్టిన వెంటనే లేదా బాల్యంలో ఏ దశలోనైనా బయట పడుతుందన్నారు.ప్రతి 100 మంది నవజాత శిశువులలో, సుమారు 3 నుండి 5 మంది నవజాత శిశువులు పుట్టుకతో వచ్చే గుండె జబ్బులతో పుడుతున్నారని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. అనేక రకాల పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు ఉన్నాయి, అయితే వాటిని సైనోటిక్ మరియు అసినోటిక్ గుండె జబ్బులుగా రెండు వర్గాలుగా విభజించారని అన్నారు. సైనోటిక్ గుండె జబ్బులు ఉన్న పిల్లలు తీవ్రమైన సైనోసిస్ (శరీరం యొక్క నీలిరంగు రంగు మారడం) మరియు సైనోసిస్ లేకుండా అసినోటిక్ ప్రెజెంట్‌లతో ఉంటారు. అసియానోటిక్ వ్యాధులు దాదాపు 2/3ని సూచిస్తాయి. మొత్తం పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు .గర్భధారణ సమయంలో మందులు తీసుకోవడం, మద్యం లేదా మాదకద్రవ్యాల దుర్వినియోగం లేదా గర్భధారణ సమయంలో వివిధ వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా అవి జన్యుపరమైనవి కావచ్చు అని ఆయన అన్నారు.చాలా మంది చిన్నారులు పుట్టిన వెంటనే లేదా జీవితం యొక్క మొదటి సంవత్సరంలో ఏ దశలోనైనా రోగలక్షణంగా మారతారుని అన్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న చాలా మంది పిల్లలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వేగంగా శ్వాస తీసుకోవడం, సరైన ఆహారం తీసుకోక పోవడం, బరువు పెరగడం, చర్మం, గోర్లు, పెదవులు, నాలుక ఉపరితలం, నీలం రంగులోకి మారడం గుండె జబ్బు యొక్క ప్రధాన లక్షణం అని అన్నారు. పదేపదే దగ్గు, జలుబు, జ్వరం, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరడం వంటివి ఉంటాయి. లేదా న్యుమోనియా, రొమ్ము పాలు పీల్చడం సాధ్యం కాకపోవడం , తినే సమయంలో నుదిటిపై చెమట పట్టడం గుండెజబ్బు లక్షణాలు గా మనం గుర్తించాలని వారు తెలిపారు. వాటిలో చాలా వరకు రోగ నిర్ధారణ చేస్తారు ఇసిజి, ఛాతీ ఎక్స్ రే మరియు ఎకోకార్డియోగ్రఫీ. ఎఖోకార్డియోగ్రఫీ పూర్తి సమాచారాన్ని అందించని కొన్ని సందర్భాల్లో, సిటీ యాంజియోగ్రఫీ లేదా కార్డియాక్ కాథెటరైజేషన్ అనేది రోగనిర్ధారణకు ప్రత్యామ్నాయ పద్ధతు లుగా ఉన్నాయని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.ఈ వ్యాధులను గర్భధారణ సమయంలోనే గుర్తించవచ్చు. ఫీటల్ ఎకోకార్డియోగ్రఫీ అని పిలువబడే ఒక పరీక్ష ఉంది. ఇది అనుభవజ్ఞుడైన పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ చేత చేయబడుతుంది. గర్భిణీ తల్లులపై జరుగుతుంది. చిన్నారుల గుండెజబ్బులకు అత్యవసర చికిత్సలో భాగంగా క్లోజ్డ్ హార్ట్ సర్జరీ లేదా ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా చికిత్స అందిస్తారని ఆయన తెలిపారు.

# బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** బాణసంచా దుకాణాల కేటాయింపునకు బుధవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఒకొక్కరికి దుకాణాలు కేటాయించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. నిబంధనల మేరకునగరంలోని రెండు మైదానాల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు జిల్లా అధికారులు అనుమతిచ్చారని, వీటిని ఎవరు అతిక్రమించవద్దని అన్నారు. డిగ్రీ కళాశాలలో 86, పెవిలియన్ మైదానంలో 42 ఏర్పాటు చేయాలని నిర్ణయించి డ్రా తీసినట్లు తెలిపారు. మొత్తం 148 మంది దరఖాస్తుదారుల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాలు కేటాయించిన్నట్లు తెలిపారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాణసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# అర్బన్ మండల్ నార్త్ లెవెల్ క్రీడలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 15(ప్రభాతవార్త):**



ఔఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ క్రీడలను బుధవారం బ్లూమింగ్ మైండ్ స్కూల్లో ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి శైలజాలక్ష్మి ృ, కన్వీనర్ అశోక్ రెడ్డి ప్రారంభించారని మండల క్రీడల హెచ్‌ఎఫ్ కార్యదర్శి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో దోహద పడతాయని మంచి జ్ఞాపకశక్తి స్పోర్ట్స్ స్పిరిట్ మంచి ఆరోగ్యం చేకూరుతాయని వారు తెలియజేశారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్ని క్రీడల్లో ప్రోత్సహించడం ఎంతో ఉత్తమమని గత కొన్ని సంవత్సరాలుగా బ్లూమింగ్ మైండ్ స్కూల్ ద్వారా ఆతిథ్యమిస్తూ క్రీడల్ని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు.రేపు బాలురకు అండర్ 14 అండర్ 17 క్రీడలు నిర్వహించబడతాయని క్రీడల కార్యదర్శి కృష్ణయ్య తెలియజేశారు.మండల కమిటీ సభ్యులు నాగప్రసాద్ నాగుల్ మీర, రోజా, విజయ కుమారి, సంపత్ బిక్కన్, రాము పాల్గొన్నారు




# ఆరోగ్యశ్రీ డిఈవో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 15(ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ఆస్పత్రిలో ఉన్న ఆరోగ్య శ్రీ డి ఈ ఓ ల రాష్ట్ర నూతన కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకోబడగా అధ్యక్షులుగా కె వినయ్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వినయ్ కుమార్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ డి ఈ ఓ ల సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరోగ్యశ్రీ డీఈవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ ఉద్యోగ భద్రత,ఉద్యోగుల వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించాలని పరిష్కరించాలని సంఘం తీర్మానించింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం కోసం టీఎన్జీవో రాష్ట్ర నాయకులు నందగిరి శ్రీను ఎన్నికల అధికారిగా కొనసాగించారు. ఎన్నిక కు ఒకే ఒక్క నామినేషన్ రావడంతో కె. వినయ్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని ఆరోగ్యశ్రీ డివోలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు అస్సోసియేట్ అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు ఎల్లేష్, లావణ్య, సహాయక కార్యదర్శి బి సతీష్, పబ్లిసిటీ సెక్రటరీ మోనిక, ముగ్గురు ఈసీ నెంబర్లుగా ఎన్నికయ్యారు.

# జాతీయ స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

- చిన్నారి పసుపులేటి వీక్షకు స్కేటింగ్‌లో పతకాలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్, మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. పసుపులేటి వీక్ష ను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లోని దోజర్, షావెల్స్ సెక్షన్ నందు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన బుధవారం పీకేఓసీ-2లోని దోజర్, షావెల్స్ సెక్షన్ నందు పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా త్రాగునీరు కలుషితం అవుతుందన్నారు. మంచినీరుతోనే ఆరోగ్యమని సురక్షితమైన వాటర్ అందజేసేందుకు ఆర్వో ప్లాంట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఏరియా అధికారులను కోరారు. ఇక్కడ సెక్షన్‌లో ఫిట్టర్స్ లేక పోవడంతో పనిచేసే వారిపై అధిక పని భారం పడుతుందని పని వత్తిడితో కార్మికులు ఇబ్బందిపడుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మునిగిల నాగేశ్వరరావు, బుద్ధ వెంకటేశ్వర్లు, నవీన్, రాబిన్ తదితరులు పాల్గొన్నారు.




## మోహన్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 15:



మండల పరిధిలోని గోపాల్రావ్‌పేట గ్రామానికి చెందిన ఎన్నారై కునారపు ప్రసాద్ అన్న మోహన్‌రావు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ పినపాక ఎమ్మెల్యే,జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం గోపాలరావుపేటలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మోహన్ రావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ ఎంపీటీసీ సత్యం, పార్టీ ప్రధాన కార్యదర్శి సతిబాబు, పార్టీ సీనియర్ నాయకులు వాసు బాబు, భవాని శంకర్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, బస్సి శీను రామచంద్రు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయులు ఏపీజే అబ్దుల్ కలాం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15ః

భారతదేశం ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు ఏపీజే అబ్దుల్ కలాం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేతగా ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి సేవ లు అందించారన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయం ఛైర్మన్ కూచిపూడి బాబు, సతీష్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలి

**-మణుగూరులో సీపీఐ ప్రదర్శన**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 ః

బీసీలకు రిజర్వేషన్ 42శాతం అమలు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరులో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి మాట్లాడుతూ చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం బీసీ రిజ్వేషన్లు 42 శాతంకు చట్టబద్ధత కల్పించాలని, జ్యాపం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకుని బిల్లుకు ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోమన్‌రావు, ఏడారి రమేష్, భిక్షం, జీవీ, సర్వర్, సమ్మక్క, సుజాత, తోట రమేష్, సీతారాములు, వేర్పుల సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## వృత్తివిద్యా శిక్షణ ఫ్యాకల్టీ భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వృత్తి విద్య శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో టైలరింగ్, కంప్యూటర్ డీటీపీ, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్, జ్యూట్, బంజారా బ్యాగ్స్, ఫోటోషాప్ మల్టీమీడియా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో సింగరేణి కుటుంబాలు, స్థానిక మహిళలు, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుభవం, ఆసక్తిగల వారు ఈ నెల 20లోపు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు ధరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.

**- వృత్తి విద్య శిక్షణకు ధరఖాస్తులు చేసుకోవాలి**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వృత్తి విద్య శిక్షణ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్, కంప్యూటర్ డీటీపీ, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్, జ్యూట్, బంజారా బ్యాగ్స్, ఫోటోషాప్ మల్టీమీడియా కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు ఈ కోర్సుల్లో సింగరేణి కుటుంబాలు, స్థానిక మహిళలు, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 30లోపు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు ధరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మణుగూరు విద్యార్థి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:



అండర్ 14 విభాగంలో ఈ నెల 16 నుంచి మూడు రోజుల పాటు సంగారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎస్‌జీఎఫ్ అండర్14 విభాగం నుంచి మణుగూరుకు చెందిన అల్లం శివ అనే విద్యార్థి ఎంపికైనట్లు ఖమ్మం జిల్లా ఆర్‌సీవో సీహెచ్ రాంబాబు బుధవారం ప్రకటించారు. మణుగూరు మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న అల్లం శివ కబడ్డీ విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచిన నేపథ్యంలో అధ్యాపక బృందం ఆ విద్యార్థిని ప్రోత్సహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా తర్ఫీదు నిచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజిని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు శివ ఎంపిక కావడం పట్ల డీసీవో బ్యూలారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్, వ్యాయామ దర్శకులు పి. వెంకట్రావు, ఏటీపీ మందా శంకర్, అధ్యాపకులు తదితరులు ప్రత్యేకంగా అభినందలు తెలిపారు.

## సోచ్ ఫౌండేషన్‌కు రూ.40వేలు విరాళం



. మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 ః

అందత్వ నివారణ కోసం విశేష కృషి చేస్తున్న సోచ్ ఫౌండేషన్‌కు బుధవారం మణుగూరు అరుణోదయ విద్యాయలంకు చెందిన విద్యార్థులు రూ. 40వేలు విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సోచ్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల అరుణోదయం విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫౌండేషన్ స్ఫూర్తిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతుగా ఆర్థిక వితరణ అందజేసేందుకు ముందుకు వచ్చారని పాఠశాల కరస్పాండెంట్ యం. అరవింద్ కుమార్ తెలిపారు. విద్యార్థి దశలోనే ఇటీవంటి సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండడం వారి భవిష్యత్‌కు మంచి బాటలు వేసేందుకు ఉపయోగ పడుతుందని వారి సేవా దృక్పదాన్ని అరవింద్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కబడ్డీ పోటీలపై ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

పినపాక,ప్రభాతవార్త,అక్టోబర్ 15:

నేషనల్ కబడ్డీ క్రీడల నిర్వహణకు మండల పరిధిలోని ఇ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల ఎంపిక కావటం గర్వకారణమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని ఇ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని బుధవారం పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. జాతీయస్థాయి క్రీడలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మ రెడ్డి, శ,గంగిరెడ్డి వెంకటరెడ్డి,గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బందారు సాంబ,వీరన్న, పూర్వ విద్యార్థుల తోట గంగాధర్,శ్రీరామ్ బృహస్పతి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వృత్తి శిక్షణ కోర్సులపై సమీక్ష సమావేశం

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

ఇల్లందు ఏరియా సింగరేణి సేవా సమితి సేవా అధ్యక్షురాలు వీసం రమ ఆధ్వర్యంలో సేవ సభ్యులు ట్రైనర్స్ తో 2025 26 సంవత్సరానికి సంబంధించి సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లో సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుల పై బుధవారం సమీక్షి ంచారు ఇల్లందు ఏరియాలో భూనిర్వాసితులకి ఉచిత వృత్తి విద్య కోర్సులు అందరికీ అందేలా చూడాలని వారి అభివృద్ధికి తోడ్పడాలని భూములు కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఆర్థికంగా తోడ్పడాలని సేవా అధ్యక్షురాలు అన్నారు అలాగే భూ నిర్వాసితులు ఉచిత వృత్తి విద్య



కోర్సులని నేర్చుకునే ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ వి అజయ్, సేవా సెక్రెటరీ ఎల్ సులక్షణ సేవా మెంబర్స్, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మైక్ సెట్ వితరణ

ఇల్లందు రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ఇంగ్లాండ్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాం మోడీ ప్రశాంత్ మండల పరిధిలోని కోమారారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. బుధవారం పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ ను కలిసి మైక్ సెట్ ను అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పోలవరం గ్రామ వాస్తవ్యులైన మోడీ శ్రీనివాస్, సుజాత దంపతుల కుమారుడు ప్రశాంత్ పాఠశాలకు సుమారు 10 రూపాయల మైక్ సెట్ ను అందజేసి సేవా భావాని చాటుకోవడం గొప్ప విషయమని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగా నాయక్, దుర్గాప్రసాద్, ప్రభు సింగ్, సత్యనారాయణ, రాజా, వీరు, త్రివేణి, నరసింహారావు, భాస్కర్, బీమా, నవత, రాంబాబు, నేహా తదితరులు పాల్గొన్నారు.

# కిబో క్రిప్టో డిజిటల్ కరెన్సీ ఐదవ వార్షికోత్సవంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

కిబో క్రిప్టో కరెన్సీ ఐదవ వార్షికోత్సవం టేకులపల్లిలో సీఈవో కణతాల వసంతరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు





ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై భారీ కేక్ ను కట్ చేయడం చేసారు. ఈ సందర్భంగా కిబో క్రిప్టో సీఈవో కనతాల వసంతరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 28 వేల క్రిప్టో కరెన్సీ ఉన్న అందులో ఏ ఒక్కటి కూడా యుటిలిటీ అనేది ఇవ్వడం లేదు భారతదేశ ముద్దుబిడ్డ కిబో క్రిప్టో ఎండి కిలపర్తి వెంకట్రావు ప్రపంచవ్యాప్తంగా ఢీ కాయిన్ డి సెంట్రల్ కాయిన్ గా ఓన్ బ్లాక్ చైన్ టెక్నాలజీ తో యుటిలిటీకి అవకాశం కల్పించబోతున్నారు. ఈ యొక్క కైను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న దుబాయిలో లిస్టింగ్ చేయబోతున్నారని అన్ని భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుందని ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ చేయబోతున్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో యువత మొత్తం డిజిటల్ కరెన్సీని వైపు యువత పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనబత్తుల సైదులు, డాక్టర్ పొనకంటి ఉపేందర్ రావు, బుర్ర ధర్మయ్య గౌడ్, లక్కినేని శ్యాంబాబు, దొడ్డ సత్యనారాయణ, పోరండ్ల జానకి, కంద స్వామి, లక్ష్మణ్, సెరప మోహన్, సాగర్, చింతల సురేష్లు, గులోతు రాజు, కుంజ రామనాథం, కూరాకుల లక్ష్మీ నారాయణ, చీమల రామకృష్ణ, బింగి కృష్ణ, కనకరాజు, పూనెం సూరిబాబు, పూజారి చక్రవర్తి రెడ్డి, రాందాస్ నాయక్ తదితరులు కిబో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 18న జరిగే రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :



బీసీ సంఘాల జేఏసీ కార్యచరణలో భాగంగా అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య అన్నారు. బుధవారం రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశానుసారం బీసీలకు 42 రిజర్వేషన్లు సాధనకై నిరసన కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల సహకారంతో అసెంబ్లీలో తీర్మానం చేసిన 42 బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదం నిమిత్తం పంపి ఏడు నెలలైనా గవర్నర్ బీసీ బిల్లుపై సంతకం చేయకుండా తాత్సారం చేయడం ఏంటని విమర్శించారు. ప్రధాని మోడీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలనుకుంటే బీసీలకు 42 రిజర్వేషన్ల అంశంపై పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక రంగాల్లో బీసీ కులాలు వెనుకబడ్డాయని వారి న్యాయమైన కోరికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో రాష్ట్రంలో అధిక శాతం బీసీలు ఉన్నారని, దాని ప్రకారమే ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. బీసీ రిజర్వేషన్ పై ఈనెల 18న జరిగే తెలంగాణ బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బొల్లి కొమరయ్య, ఉడుత ఐలయ్య, వడ్ల శీను, బసి పాక రవి, షేక్ వలి, యాదగిరి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షునికై అభిప్రాయ సేకరణ

ఇల్లందు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి అభ్యర్థులపై ఏఐసిసి సెక్రెటరీ, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ జాన్సన్ అబ్రహం, ఎమ్మెల్యే కోరం కనకయ్యల సమక్షంలో బుధవారం అభిప్రాయ సేకరణ చేపట్టారు. డిసిసి పదవి కోసం ఇల్లందుకు చెందిన సీనియర్ నాయకులు ఎస్. కె. జానీ, రేకులపల్లికి చెందిన ఏలూరి కోటేశ్వరరావులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా నాయకుల వద్ద నుండి రహస్యంగా అభిప్రాయాలను సేకరించారు. ఈ అభిప్రాయాలను టీపీసీసీ ద్వారా ఏఐసీసీకి పంపడం జరుగుతుందని ఇంచార్జ్, స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు మోత్కూరి ధర్మారావు, రాష్ట్ర రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, నల్లపు దుర్గాప్రసాద్, సుబ్బారావు, సంజీవ్ ముదిరాజ్, సాగరిక, నాగేందర్ రెడ్డి, తోట దేవి ప్రసన్న, పట్టణ, మండల అధ్యక్షులు





దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, గందే సదానందం, చిట్టిబాబు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

## - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపరచాలని

## డిమాండ్: కమటం వెంకటేశ్వరరావు

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్15:

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఐక్య వేదికగా ఏర్పడిన "బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జెఎసి) పిలుపునిచ్చిన "బంద్ ఫర్ జస్టిస్ రాష్ట్ర బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్ లో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా పాల్గొంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన అశ్వాపురంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధన పోరాటాన్ని తెలంగాణ ఉద్యమ తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా మలచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపినా, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళన కలిగించేదని అన్నారు. హైకోర్టు విధించిన స్టే కారణంగా రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయిన పరిస్థితికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ. కులవ్యవస్థను కొనసాగిస్తూ, అసమానతలను పెంపొందించే విధానాలను అమలు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు రావాల్సిన హక్కులను కాలరాస్తోంది, అని వెంకటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (





ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటి అమలవుతున్నప్పటికీ, బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం అన్యాయమని ఆయన స్పష్టం చేశారు. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు నిర్ణీత కాలంలో ఆమోదం పొందకపోతే నోటిపై చేయవచ్చని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని, బీసీ రిజర్వేషన్ల సాధనలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారని ఆయన వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే, రాష్ట్రం నుంచి కేంద్రం వరకు బీజేపీని భూస్థాపితం చేయాలి, అని కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మేలపురం సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, మల్లబోయిన లింగయ్య, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, కొత్తపల్లి సత్యనారాయణ, సబ్బా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి జెఎసి ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌కు వినతి

### 18న చేపట్టిన బంద్‌కు సహకరించాలని వినతి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట బిసి జెఎసి ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్‌కు బంద్‌కు సహకరించాలని కోరుతూ బుధవారం వినతిపత్రం అందజేశారు. 42శాతం బిసి రిజర్వేషన్ విషయంలో హైకోర్టు



ఇచ్చిన తీర్పును నిరశిస్తూ తెలంగాణ రాష్ట్ర బిసి జెఎసి ఈనెల 18 శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట పట్టణంలో బిసి జెఎసి తరపున బంద్‌ను ప్రకటించారు. వ్యాపార వర్గాలతో మాట్లాడి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ బంద్‌కు సహకరించాలని, బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులును బిసి నాయకులు కోరారు. బంద్‌కు అన్ని వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని రాజకీయ పార్టీలు, అన్నిరకాల యూనియన్‌లు బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ బిసి జెసి నాయకులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

*దమ్మపేట, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య బాధితులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామానికి చెందిన వెర్దల కిరణ్ కుమార్, నాచారంకి చెందిన నక్క మనీషాలు వివిధపొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ద్వారాగా ఉండాలని సూచించి ట్రీట్మెంట్ వైద్యఖర్చుల కోసం



భయపడవద్దన్నారు. ఎల్‌ఓసి ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని ఎమ్మెల్యే జారె వారికి భరోసా కల్పించారు.

## నేడు జిల్లా డిసిసి ఆశావహుల నియామకపత్రాల స్వీకరణ

*దమ్మపేట, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ఆశా వాహుళ నియామక పత్రాల స్వీకరణ కార్యక్రమం నేడు అనగా గురువారం మండలంలో పట్వారిగూడెం గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్‌హాల్‌లో జరుగు నియోజకవర్గ స్థాయి సమావేశంలో స్వీకరించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు విచ్చేస్తున్నారని కావున కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలలో ఆసక్తిగల వారు ఉంటే, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవికి నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు తప్పని సరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

### 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేధోమథనం విలువైన సూచనలు చేసిన విశ్రాంత ఉన్నతాధికారులు

### హాజరైన సంస్థ సీఎండీ, డైరెక్టర్లు సంస్థ చరిత్రలో తొలిసారిగా విన్నూత్న కార్యక్రమం

*కొత్తగూడెం, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

సింగరేణి ఉజ్వల భవిష్యత్, రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సి న వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు, ఉద్యోగులు, అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజమాన్యం.. ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేధోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేధోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి. సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి, హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్ల తో సింగరేణి సంస్థ డైరెక్టర్లు మరియు పదవీవిరమణ పొందిన డైరెక్టర్ల చే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ బుధవారం జిఎం (సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేధోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగం లో ఉన్న పోటీని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి, బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల, జనరల్ మేనేజర్ల అనుభవాలు, సలహాలు ఎంతో ముఖ్యం అని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ మరియు సౌర విధ్యుత్ ఉత్పత్తి, సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరెక్టర్, జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరెక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి మరియు సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరెక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పి!!పి) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరెక్టర్(ఈ!!ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరెక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికె రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి, హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నివాసాల మధ్య బాణాసంచాల దుకాణాలకు అనుమతులు ఇవ్వోద్దు

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

దీపావళి బాణా సంచాల దుకాణాలను నివాసాల మధ్య ఏర్పాటు చేసుకొని విక్రయించేందుకు అనుమతులు ఇవ్వోద్దని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ అధికారులకు వినతి పత్రాలను అందించారు. బుధవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్, అగ్నిమాపక శాఖ, పోలీసులకు ఆయన వినతి పత్రాలను అందించారు. స్థానిక వాసవి భవన్ నివాసాల మధ్య ఉండటం వలన అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. నివాసాల తో పాటు, వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాలు అక్కడికి దగ్గర్లోనే ఉన్నట్లు ఆయన చెప్పారు. బాణా సంచాల వ్యాపారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.




## ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించి, రైతులు అభివృద్ధి చెందాలి

### మధుకాన్ షుగర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు రైతులు ఫ్యాక్టరీ అభివృద్ధి కి సహకారాన్ని అందించి, రైతులు అభివృద్ధి చెందాలని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడించారు. రాజేశ్వరపురం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ లోని తన చాంబర్ లో రైతులతో చెరకు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో నామ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ ఏడాది చెరకు క్రషింగ్ సీజన్ లో చెరుకు టన్ను కు అన్ని రాయితీలు కలుపుకుని



రూ.3758 లను అందించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.210 అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా అత్యధికంగా చెరుకు సరఫరా చేసిన, ఆధునిక పద్ధతిలో చెరుకు సాగు చేసిన రైతులకు, ఎక్కువ చెరుకును సరఫరా చేసిన రైతులకు యాంత్రీకరణ పద్ధతి, ప్రదర్శనా క్షేత్రంలో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతులకుప్రోత్సాహకాలు అందించనున్నట్లు ఆయన చెప్పారు. డిసెంబర్ మొదటి వారంలో క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులు నూతన పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన చెప్పారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, కేన్ డీజీయం (ఫైనాన్స్) వెంకటేశ్వర్లు, కేన్ డీజీఎం అప్పారావు, హెచ్.ఆర్.నరేష్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకు కౌన్సిలింగ్

*రుద్రంపూర్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు పద్మావతి ఖని మైన్, ఏరియా వర్క్ షాప్ !! సివిల్ డిపార్టుమెంటు నందు విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన/ మరణించిన ఉద్యోగుల వారసులు 04 (నలుగురు), ఒక్కరికి మంత్లీ మానిటరింగ్ కంపెన్సేషన్ కొరకు పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఈ!!ఎం), ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాంప్రసాద్, సివిల్ డిపార్ట్మెంట్ అధికారి రాజారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, పద్మావతి ఖని సంక్షేమ అధికారి ఎం.డి. షకీల్, కే శ్రీనివాస్ జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్, దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక ప్రజాప్రతినిధుల పాలన సగం.. సగం..

## రెండు ప్రభుత్వాలలో చేసే అవకాశం

ఏన్కూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :రాబోయే కాలంలో స్థానిక పంచాయతీ ఎన్నికలు జరిగితే.. ఈ ప్రభుత్వంలో సగం కాలం.. వచ్చే ప్రభుత్వంలో సగం కాలం గడిపే పరిస్థితి నెలకొంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వ ము ఏర్పడి 22 నెలలు గడిచిపోయింది.సర్పంచుల కాలం ముగిసి 20 నెలలు గడిచింది.ఎంపీటీసీ..జడ్పిటిసి..ఎంపీపీల కాలం కూడా ముగిసింది.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు లేకపోవడంతో ప్రజా పాలన గాడి తప్పింది.ఇదిగో పులి..అదిగో తో క అన్న మాదిరిగా స్థానిక ఎన్నికల పంచాయతీ జరుగుతుంది.ఇక ఎన్నికలు వస్తు న్నాయి! పోతున్నాయి! రేపే ఎన్నికలు సిద్ధంగా ఉండండి..అనే మాటలు మినహా యించుకొని స్థానిక ఎన్నికలు మాత్రం జరగడం లేదు.బీసీలకు



42 శాతం స్థానికం లో రిజర్వేషన్లు ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేసింది.దీనికి తోడు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆశలు చిగురించాయి. ఈ క్రమంలో జీవో 9 కి చట్టబద్ధత లేదని..50 శాతం మించి రిజర్వేషన్లు పెంచవద్దని హైకోర్టు తీర్పుతో..ఎన్నికలు వాయిదా వడ్డాయి.దీంతో ఆశావాహులు ఆశలు అడియాశలయ్యాయి.ఒకవేళ రాబోయే కాలంలో ఎన్నికలు జరిగినా..సర్పంచులు..ఎంపీటీసీ లు..జడ్పీటీసీలు..ఎంపీపీలో సగం ఈ ప్రభుత్వంలో..మరో సగం 2028 రాబోయే నూతన ప్రభుత్వములో పని చేయవలసి ఉంటుంది.తెలంగాణలో స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పాలన గాడి తప్పింది.ఏ సమస్య వచ్చిన చెప్పుకునేందు కు పెద్ద దిక్కు లేదు.గ్రామాలలో పారిశుద్ధం లోపించింది..కొన్ని గ్రామాలలో వీధి దీ పాలు పెట్టకపోవడముతో అంధకారంలో గ్రామాలు ఉంటున్నాయి.దోమల నివారణ కు ఫాగింగ్ దిక్కు లే దు.మురికి కాలవలో చెత్తాచెదారం తీసే నాధుడు లేడు.తట్ట మ ట్టి పోయించే దిక్కు లేదు.హరితహారం మొక్కలు పెట్టే ఆలోచన లేదు.పిచ్చి మొక్కలు..తదితర మొక్కలు రోడ్లను కమ్మేస్తున్నాయి.పంచాయతీ కార్యదర్శులకు బాధ్యత ఉన్నా గాని నిధుల కొరతతో పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలయ్యారు.




## ప్రభుత్వం పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

ఏన్కూరు, అక్టోబర్ 15, ప్రభాత వార్త: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు సరైన సమయంలో ఇవ్వకపోవడంతో వాళ్ల బ్రతుకులు అగమ్య గోచరం గా మారాయి.సరైన సమయంలో వేతనాలు అందకపోవడంతో కొంత మంది ఉద్యో గులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు విధితమే.తెలంగాణలో పెద్ద పండుగ లై న బతుకమ్మ.. విజయదశమి పండగకి సైతం సమగ్ర శిక్షణలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు వేతనాలు అందకపోవడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరి స్థితి వచ్చిందని..దీపావళి పండుగకి అయిన పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ఎమ్మార్సీ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధా న కార్యదర్శి చింతన బోయిన రుద్రగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేం ద్రమైన ఏనుకూరులోని ఎమ్మార్సీ భవనంలో రుద్రగిరి మాట్లాడుతూ..కొన్ని సంవత్స రాలుగా తక్కువ వేతనాలతో సమగ్ర శిక్షలో పనిచేస్తున్నామని..పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశకు.. నిస్పృహ లోనై సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున గుండెపోటుతో మరణిస్తున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు.తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పని చేస్తున్నటువంటి దాదాపు 20,000 వేల మందికి ఇప్పటి వరకు సెప్టెంబర్ నెల వేతనాలు రాకపోవడం విచార కర మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత డిసెంబర్లో 28 రోజులపాటు సమ్మె చే సినా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదని..అయినా ప్రజా పాల న ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని మేము నమ్మేమని ఆయన అన్నారు.సమ్మె కాలపు హామీలను అమలు చేసి..ఉద్యోగ భద్రత కల్పించి..రిటైర్మెంట్ బెనిఫిట్స్ కలి పించి..విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.



# అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

కారేపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త దేశాన్ని విజ్ఞానపరంగా అత్యున్నత స్థానంలో నిలబెట్టిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం కావాలని ఎన్ ఎస్ ఎస్ పి ఓ సుధారాణి అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారంఅబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి ఆదేశానుసారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో సుధారాణి మాట్లాడుతూపేదరికంలో జన్మించి, పట్టుదలతో తాను కోరుకున్న జీవితాన్ని సాధించి, ఈ దేశాన్ని విజ్ఞానపరంగా అత్యున్నత స్థానంలో నిలబెట్టిన వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.ఉన్నత చదువులతో ఇంజనీర్, శాస్త్రవేత్తగా, భారతదేశం గర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం



చుట్టారన్నారు. దేశ రక్షణ వ్యవస్థకు ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఊతంగా అందించి, మిస్సైల్ మ్యాన్గా కీర్తిని అందుకున్న గొప్ప వ్యక్తి. అని కొనియాడారు.క్రమశిక్షణ, దేశభక్తి, విజయాన్ని సాధించాలనే సంకల్పాన్ని యువతలో పెంపొందించేందుకు ఆయన చేసిన రచనలు కూడా స్ఫూర్తిదాయకం అన్నారు.ప్రపంచ దేశాల సరసన అణ్వస్త్రదేశంగా భారత్ను నిలబెట్టి, ఎటువంటి అంతర్జాతీయ శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గం అని చాటిచెప్పడంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిది అన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలకు రాష్ట్రపతి వంటి అత్యున్నత



పదవి ఆయనను అలంకరించిందన్నారు. రాష్ట్రపతిగా ఆయన దేశంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రపతిగా పదవీకాలం పూర్తి అయిన తరువాత ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసు కొండపల్లి శేషు ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు

# కోతుల దాడులతో గ్రామాల్లో నెలకొన్న భయాందోళనలు

## నియంత్రణలో విఫలమైన గ్రామపంచాయతీలు

కారేపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త సింగరేణి మండలం వ్యాప్తంగా రోజురోజుకు కోతుల బీభత్సం.. పెరిగిపోతుంది. పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్న గ్రామపంచాయతీలో కోతుల నివారణలో పూర్తిగా విఫలమవుతున్నట్లు తెలుస్తుంది ఇటీవల కాలంలో కోతుల మనుషులపై చేస్తున్న దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో నడిచి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. స్థానిక కారేపల్లి బస్టాండ్ సెంటర్లో గల దుకాణాల వద్ద కోతులు సంచరిస్తూ నాన ఇబ్బందులు పెడుతున్నాయి. ఇటీవల కాలంలో మాదారం, పేరుపల్లి, ఇతర ప్రాంతాలలో కోతులు ఇళ్లల్లో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆసుపత్రి పాలయ్యారు.



ఇకపోతే పంట పొలాల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం పత్తి చేలు కాపు దశలో ఉన్న తరుణంలో మూకుమ్మడిగా కోతులు సంచరిస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయి. రైతులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ఎలాంటి ఫలితం కనబడట్లేదు. వరి పొలాల్లో వరి ఈనె దశలో ఉన్న తరుణంలో నష్టపరుస్తున్నాయి. దుకాణాల నుండిసామానులు తీసుకునేవారి పైనా పిల్లలపైనా కోతులు ఆకారణంగా దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయతీలు నిర్లక్ష ధోరణి అవలంబిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీలకు బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీలకు వచ్చే నిధులే తమ పర్యవేక్షణకే



సరిపోవడంలేదని కోతులు పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిధులు సమకూర్చాలని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. కారేపల్లిలో గల కెజిబివిలో పక్కనే చెట్లు ఉన్నాయి కోరుతున్నారు. తీవ్రంగా వరద కాలువ ఉండటంతో పాటు విపరీతమైన చెట్లు ఉండడంతో విద్యాలయప్రాంగణంలోనే విపరీతమైన కోతులు సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్తున్నాయి. ఇకపోతే కారేపల్లి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, బిసి కాలనీ, రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదా మార్గంపైనే సంచరిస్తూ తీవ్ర ఇబ్బందుల గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీల్లో కోతుల బెడద నివారిం క్రమంలో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

## హెడ్ కానిస్టేబుల్ కొండయ్యకు రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారం.



ఏన్కూరు, అక్టోబర్ 15, ప్రభాత వార్త :మండల కేంద్రమైన ఏనుకూరులోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొండయ్య రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారం అందుకున్నారు.ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కొండయ్య చేసిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారంనకు ఎంపిక చేశారు.ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సునీల్ దత్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని కొండయ్యకు అందజేశారు.20వేల రూపాయల నగదును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా కొండయ్యను ఏన్కూరు ఎస్ ఐ సంధ్యతో పాటు సిబ్బంది అభినందించారు.




ప్రత్యేక చొరవ చూపించి కృత్రిమ చేయి అందించేందుకు సహకరించిన వైరా పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరికి కృత్రిమ చేతులు ఏర్పాటు

వైరా అక్టోబర్ 15 (ప్రభాతవార్త) రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యములో వైరా పోలీసుల చొరవతో ఇద్దరు యువకులకు కృత్రిమ చేతులు బుధవారం జరిగిన కార్యక్రమంలో మంగళగిరి లో అందించారు.వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన పమ్మి ముత్యం గత 20 యేండ్ల క్రితం ప్రమాదములో చేతిని కోల్పోయి జీవనము సాగిస్తుండగా అదేవిదంగా కారేపల్లి మండలము జైతురం తండా కు చెందిన కేలోత్ నరేష్, గత ఏడాది ప్రమాదవశత్తు చేతిని కోల్పోయి దినం ధన జీవనానికి ఇబ్బందికరముగా మారడముతో.వీరు తమ సమస్యను వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు దృష్టికి తీసుకురావడముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులను సంప్రదించి వారి సహకారముతో జర్మనీ నుండి దిగుమతి చేసుకున్న అదునాతన టెక్నాలజీ తో కూడిన కృత్రిమ చేతిని అందించారు. బుధవారం బాధితుడు పమ్మి ముత్యం వారి విషయం లో

## గర్భిణీలు బాలింతలు బలమైన ఆహారం తీసుకోవాలి..

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త :

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో రేజర్ల గ్రామంలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషన్ మాసం ప్రోగ్రాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రాజెక్ట్ అధికారి మెహరున్నిశ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి బలమైనటువంటి పోషక విలువైన ఆహార పదార్థాలు వాడాలని తద్వారా ఆరోగ్యవంతంగా తల్లులు బిడ్డలు ఉంటారని ఆమె అన్నారు. అనంతరం శ్రీమంతాలు, అక్షర్యాసం కార్యక్రమాలు



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మార్తమ్మ, పుల్లమ్మ, జయప్రద, వీరవాణి, తల్లులు హాజరయ్యారు.

## సర్వే పనులను అడ్డుకున్న ఆయకట్టు రైతులు

పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం పెనుబల్లి రాథోని చెరువు ఆయకట్టు రైతులకు సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు కాలువ సర్వే పనులను, ప్రాజెక్టు అధికారులను మంగళవారం ఆయకట్టు రైతులు తమ అభ్యంతరాలు వ్యక్తం చేసి సర్వే పనులను అడ్డుకున్నారు. పెనుబల్లి గ్రామ రైతులు కాలువ నిర్మాణాన్ని అభ్యంతరం తెలుపుతూ బుధవారం కల్లూరు సబ్ కలెక్టర్, పెనుబల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ లకు వినతి పత్రం అందజేశారు. తమ పొలాలలో 75 అడుగుల వెడల్పుతో కాలువ వచ్చి ఆగిపోతుందని, అట్టి కాలువ వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకపోగా సీతారామ ప్రాజెక్టు కాలులోని నీరు వృధాగా పోయి వేసిన పంటలు ముంపుకు గురవుతాయని వినతి పత్రంలో పేర్కొంటూ రైతులు



కాలువ నిర్మాణాన్ని చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్, తహసిల్దార్‌లు సానుకూలంగా స్పందించి కాలువ సర్వేను పరిశీలించి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చిరస్మరణీయుడు చలమాల సూర్యనారాయణ

### - ఘనంగా నిర్వహించిన 43 వర్ధంతి సభ

పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

చలమాల సూర్యనారాయణ చిరస్మరణీయుడని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ చలమాల సూర్యనారాయణ 43వ వర్ధంతి సభ బుధవారం సిపిఎం సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా సూర్యనారాయణ చిత్రపటానికి సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు, జాజిరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సంఘం మండల అధ్యక్షులు గౌడ సంఘం కమలాకర్ రావు, టిఆర్ఎస్ మండల నాయకులు వంగా గిరిజాపతి రావు లు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిర్మాణానికి చలమాల సూర్యనారాయణ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద కార్మిక వర్గం కోసం, వ్యవసాయ కూలీల కోసం, సన్నా చిన్నకారు రైతాంగం కోసం ఆనాడే భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర చలమాల సూర్యనారాయణ కి ఉందని, గత నలభై మూడు సంవత్సరాల కాలంలో ఆయన చేసిన పోరాటాలనే



భవిష్యత్తు తరాల కోసం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల యొక్క సొసైటీల ఏర్పాట్లు కోసం ఆనాడు జరిగిన పోరాటాల్లో సూర్యనారాయణ ముందున్నారని అన్నారు. అనంతరం ఈడ కమలాకర్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు , రిటైర్డ్ టీచరు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, బీసీ సంఘం నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు వంగా గిరిజాపతిరావు, మల్లెల శ్రీనివాసరావు, వేముల నరసింహారావు, లక్ష్మీ ్మనారాయణ, సిపిఎం నాయకులు చెమట విశ్వనాథం చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, చిట్టి మొదలు కృష్ణ, కల కోట వెంకటేశ్వర్లు, కండే సత్యం, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, చలమాల జ్యోతి, రజిని, లక్ష్మీ ్మ, వీరస్వామి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు

## కంపెనీపై చర్యలు లేవు... రైతులకు నష్టపరిహారం లేదు...

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త :

కాయ కష్టం చేసి దేశానికి పట్టేడు అన్నం పెట్టే రైతుకి నిలువునాఅన్యాయం జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు ఏదైనా చిన్నపాటి పొరపాటు చేస్తే వాడిని అన్ని రకాలుగా ఇబ్బందులు గురిచేసే నేటి సమాజంలో ఓబడా కంపెనీ రైతులకి నకిలీ విత్తనాలు ఇచ్చి నిలువునా మోసం చేసిన నెలరోజులు దాటిన ఇంతవరకు కంపెనీపై చర్యలు తీసుకోకపోగా , రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించక పోవడంతో బాధిత రైతుల్లో ఆందోళననెలకొంది. ప్రతి వ్యవసాయ సీజన్కు పుట్టగొడుగుల్లాగా కొత్తరకం వరి వంగడాలు వచ్చాయి అధిక దిగుబడులు ఇస్తాయని దుకాణదారులు రైతులకు మాయమాటలు చెప్పి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దుకాణదారుల మాటలు నమ్మి అధిక దిగుబడి వస్తాయనిరైతులు పుట్టిన కాడల్ల వడ్డీలకు సైతం తీసుకొచ్చి వేలాది రూపాయల పెట్టుబడు లుపెట్టిసాగు చేసి తీరా అనుకున్న టైం కన్నా ముందే కొంత శాతం పొట్ట దశకు రావటం మరి కొంత శాతం రాకపోవడం లాంటి తీరును చూసి రైతులు నకిలీ విత్తనంగా గుర్తించి మోసపోయావని రైతులు లబో దిబో మంటు తలలు పట్టుకున్నారు. ప్రభుత్వం ఓపక్క అమాయక రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మినట్లయితే అట్టి దుకాణాలపై లైసెన్సులు రద్దుచేసి, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేయటం జరుగుతుందే తప్ప క్రియాశీలకంగా చర్యలు



తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు వస్తున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గం లోని ఏంసూరు మండలం లోని కందుకూరు భరణి పాడు మర్లపాడు గ్రామాలలో బిపిటి 27 82 వరి వంగడాన్ని దాదాపు 500 మంది రైతులు సుమారు రెండువేల ఎకరాల్లో సాగు చేసి నిలువునా మోసపోయావని రోడ్డున పడ్డారు. ఈ విత్తనం సాగు చేసి మోసపోయామని నెలరోజుల క్రితం వేలుగులోకి వచ్చినప్పటికీ ఓవైపు రైతులు మాకు జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించండి అని వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందం లా దృష్టికి తీసుకెళ్లిరైతులు మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యల నుస్పందించిన ఎమ్మెల్యే దంపతులు స్వయంగా వరి పంటలను పరిశీలించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. వందలాదిమంది రైతులకు నకిలీ విత్తనాలు అమ్మి మోసం చేసిన కంపెనీపై చర్యలు తీసుకోకపోగా, రైతుకు జరిగిన నష్టాన్ని అంచనాలు కట్టే ఇవ్వటంలో కంపెనీ కూడా జాప్యం చేయటం పట్ల బాధితరైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సకాలంలో తమకు జరిగిన నష్టానికి న్యాయం చేయకపోతే న్యాయస్థానం ద్వారా అయినా పరిష్కరించుకునే విధంగా రైతులు సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం.




## కష్టపడ్డ వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు..

### - కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది..

### - డిసిసి అధ్యక్షుల నియామక సమావేశంలో ఎమ్మెల్యే

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త :



కష్టకాలంలో సైతం కాంగ్రెస్ పార్టీని భుజాలపై మోసి నేడు అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుల నియామకంలో భాగంగా కార్యకర్తల ప్రజా అభి ప్రాయసేకరణలో భాగంగా సత్తుపల్లి ఎమ్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో భాగంగా నూతన డిసిసి అధ్యక్షులు నియామకం కోసం ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ఆమె పై విధంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాదని పార్టీ లేనిదే నాయకులు లేరని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద గుర్తు చేశారు . పార్టీ నాది దీన్ని భుజాన మోసే సత్తా నాకు ఉందని ఎవరైనా ముందుకొస్తే దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె అన్నారు. డిసిసి అధ్యక్ష పదవి కోసం ఆశావాహులు ఎవరైనా కావాలనుకుంటే దరఖాస్తు పైన రాసిస్తేవారి పేర్లు గోప్యంగా ఉంచి ఎంపిక కోసం ఏఐసీసీ కి పంపించనున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తన తండ్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎంతో కృషి చేశారని ఆయన వారసుడుగా తాను మీ అందరికీ అండదండగా ఉండి అభివృద్ధిలో పాలు పంచుకుంటానని యువ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలోపేతం కోసం అందరూ ఐకమత్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకునే విధంగా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కోరారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని అభిప్రాయాలు సేకరించి అధ్యక్ష పదవికి పోటీ చేసి వారు ఉంటే ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ సమావేశంలో వివరించారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ, పి ఆర్ ఓ వంగర్ రాకేష్, సత్తుపల్లి పార్టీ ఇన్చార్జి చెక్కిలం రాజేశ్వరరావు, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పి దుర్గాప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త సీతారాములు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు ,చంద్రశేఖర్ రెడ్డి, కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు ,పింగళి శామ్యూల్, కమల్ భాష, ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.



## అబ్దుల్ కలాం జీవితం నేటి తరంకు ఆదర్శం

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం జీవితం నేటి తరంకు ఆదర్శమని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం విజయాలు నేటి తరంకు స్ఫూర్తిదాయకం అన్నారు. అంచెలంచెలుగా రాష్ట్రపతి వరకు ఎదిగారని ఆయన అన్నారు. అబ్దుల్ కలాం స్పూర్తితో నేటి యువత తమ లక్ష్యంను సాధించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ .షరీఫుద్దీన్, నేలకొండపల్లి మండల బిజేపి ఉపాధ్యాక్షుడు పురాణం దివాకర్, ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి, పిట్టల సూరిబాబు, ఎలిగేటి నరసింహారావు. గెల్లా నాగసాయి. దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించి



తనిఖీ చేశారు. హాస్పిటల్లోని రోగులతో ఆయన మాట్లాడారు. హాస్పిటల్లో రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను గురించి ఆయన వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం, రామచంద్రాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హాజరు శాతం ను పెంచేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ రేసులో కంచర్ల...

### అబ్జర్వర్ కు దరఖాస్తు అందజేత సీనియర్ నాయకుడికి పదవి దక్కేనా...

*కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ), పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి,,డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది. 31 సంవత్సరాలు 1969 నుంచి 2000 వరకు ఉచితంగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంజి రోడ్ లో ఉన్న తన భవనాన్ని ఎలాంటి అద్దె లేకుండా ఇచ్చామని చెప్పారు. పార్టీ తనకు అధ్యక్ష పదవి ఇస్తే పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని, పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు. రాజకీయంగా అపార అనుభవం ఉందని చెప్పారు. ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్తానని చెప్పారు.



## షీ టీమ్స్, పోక్సో యాక్ట్ పై అవగాహన సదస్సు

*కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి లిటిల్ బడ్స్ హైస్కూల్ లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏ హెచ్ టీ యూ పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీ టీం అండ్ ఏ హెచ్ టీ యూ ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని, మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు.18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయ్, టీచర్స్, షీ టీమ్ ఏ ఎస్ ఐ నాగయ్య, స్టూడెంట్స్ పాల్గొన్నారు.







## బీరోలు గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 15(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం ప్రారంభించారు. గ్రామంలోని ఆవులకు, గేదెలకు ఉచితంగా గాలికుంట నిరోధక వేశామని తెలిపారు. ఈ సందర్భంగా



పశువైద్య అధికారి డాక్టర్ భవిత మాటాడుతూ..పశువులకు గాలికుంట వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి. ఈ వ్యాధి వల్ల పశువులకు నోరు,కాళ్లలో గాయాలు ఏర్పడి పాల ఉత్పత్తి తగ్గుతుందని తెలిపారు.కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తాయని రైతులు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవందర్ 14 వరకు కొనసాగుతుందని, బీరోలు పరిసర ప్రాంతాలలో రైతులు అందరు పశువులకు నెలకొకసారి టీకాలు వేయించుకోవడం అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు డాక్టర్ నాగమణి, మల్సూర్,బాబురావు, తుమట్ల శ్రీను, చుంచు మదార్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించి, రైతులు అభివృద్ధి చెందాలి

### మధుకాన్ షుగర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు రైతులు ఫ్యాక్టరీ అభివృద్ధి కి సహకారాన్ని అందించి, రైతులు అభివృద్ధి చెందాలని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడించారు. రాజేశ్వరపురం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ లోని తన చాంబర్ లో రైతులతో చెరకు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో నామ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ ఏడాది చెరకు క్రషింగ్ సీజన్ లో చెరుకు టన్ను కు అన్ని రాయితీలు కలుపుకుని రూ.3758 లను అందించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.210 అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా అత్యధికంగా చెరుకు సరఫరా చేసిన, అధునిక పద్ధతిలో చెరుకు సాగు చేసిన రైతులకు, ఎక్కువ చెరుకును సరఫరా చేసిన రైతులకు యాంత్రీకరణ పద్ధతి, ప్రదర్శనా క్షేత్రంలో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతులకుప్రోత్సాహాలకు అందించనున్నట్లు ఆయన చెప్పారు. డిసెంబర్ మొదటి వారంలో క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులు నూతన పద్ధతలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన చెప్పారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, కేన్ డీజీయం (ఫైనాన్స్) వెంకటేశ్వర్లు, కేన్ డీజీఎం అప్పారావు. హెచ్.ఆర్.నరేష్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు లో 53 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### కొనుగోలు కేంద్రాలలో విక్రయాలకు అన్ని సిద్ధం చేసుకోవాలి

### కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

పాలేరు డివిజన్ పరిధిలో మొత్తం 53 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ యం. సతీష్ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి పాలేరు డివిజన్ లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలం లో 22 కేంద్రాలకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు. గన్నీ సంచులు, టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలని ఆయన చెప్పారు. కాంటాలలో ఎలాంటి తప్పిదాలు లేకుండా ఉండేందుకు ఏంట్రీ ఆర్డర్ ప్రకారం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు దుర్గాభవాని, ఈశ్వరి, శిరిష, అరవింద్, అవినాష్, సొసైటీ సీఈవో లు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లపై పర్యవేక్షణా లోపం

**నాసిరకపు నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు**

**కానరాని ఇంజనీరింగ్ అధికారులు**

**పేద ప్రజలంటే ఇంత నిర్లక్ష్యమా.!**

**అమాయకులే ఆసరా**





**ఆశ్వాపురం, ప్రభాతవార్త**

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొంతమంది కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి నాసిరకంగా నిర్మిస్తున్నారు. లబ్ధిదారుల పేదరికాన్ని,అమాయకత్వాన్ని ఆసరా గా తీసుకొని వారిని మోసగిస్తున్నారు.పేదరికంలో మగ్గుతున్న వారి జీవితాలను ఆర్థికంగా మరింత చిన్నాభిన్నం చేస్తున్నారు.ఇంత తతంగం జరుగుతున్నా సంబంధిత హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు.అశ్వాపురం మండలంలో రెండు విడతలుగా పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లలను ప్రభుత్వం మంజూరు చేసింది.వీటిని స్థానిక శాసనసభ్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించి నిర్మాణం చేపట్టుకోమన్నారు.ఇంతవరకు బాగానే ఉంది.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్లలు వచ్చిన లబ్ధిదారులు సంతోషించారు.ఆర్థికంగా ఎంతో కొంత నిలదొక్కుకుని ఉన్న కుటుంబాలు తమ ఇళ్లను సొంతంగా నిర్మాణం చేసుకుంటున్నారు. పేదరికంలో మగ్గుతున్న కొన్ని కుటుంబాలు నిర్మాణం చేసుకోలేక ఏమి చేయాలో ఇళ్లలు వచ్చినందుకు సంతోషపడాలా, లేక ఆర్థిక స్థోమత లేక అప్పులు చేయాలా అనే సమస్యతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలపై కాంట్రాక్టర్ల డేగకన్ను పడింది.చిన్నగా వారిని మభ్యపెట్టి మాయచేసి ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలకు పూర్తిగా కాంట్రాక్టర్ కు ఇస్తూనే మరొక లక్షన్నర నుండి మూడు లక్షల వరకు అదనంగా ఇల్లు నిర్మించే విస్తీర్ణాన్ని బట్టి చెల్లించేటట్లు,లేదా మట్టిపని,సెంట్రింగ్ పని కి లబ్ధిదారుడే ఖర్చు పెట్టుకునేటట్లు కాంట్రాక్టర్లు లబ్ధిదారులతో ఒప్పందాన్ని కుదుర్చుకుని, నిర్మాణం మొదలుపెట్టారు.రెండు నుండి మూడు అడుగుల లోపు పునాది తీసి పిల్లర్లు నిలబెట్టారు. పోసిన పిల్లర్లు పుట్టింగ్ సరిగా పోయాక ఊపితే ఊగుతున్నాయి.వీటికి అనుసంధానంగా బేస్ మట్టం భీములు నిర్మించారు.పిల్లర్లకు అనుసంధానంగా బేస్ మట్టం భీములకు నాసిరకం ఐరన్ తో కాలమ్స్ ను ఏర్పాటుచేసి ఇరుప్రక్కలా వాటికి షట్టర్లతో సపోర్టు పెట్టీ వాటిలో కాలమ్స్ ఆరడుగు మేర పూడే విధంగా దానిలో ఇసుకను నింపి దానిమీద కాంక్రీట్ తో భీములు నిర్మించారు. ఇట్టి విషయా న్ని పసిగట్టిన చుట్టుప్రక్కల అభ్యుదయ యువకులు ఇది సరిఅయిన పద్ధతి కాదుకదా,ఇలా ఎలా నిర్మాణం చేస్తారు,పునాది గట్టిగా లేకపోతే ఇల్లు ఎలా నిలబడుతుంది అని ప్రశ్నించగా వారిని కూడా మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేసినాడు.ఈ షట్టర్లు తీసిన తరువాత గ్రావెల్తో నింపి కమ్మెద్దాం అనుకున్నాడు కానీ ఈ నాసిరకపు నిర్మాణం ప్రకృతి కి కూడా నచ్చలేదేమో ఒక్క వర్షం వచ్చేసరికి సదరు కాంట్రాక్టర్ నిర్మించిన నిర్మాణంలోని డొల్లతనం బయటపడ్డది.పోసిన ఇసుక కొట్టుకుపోయి భీముల రాడ్లు బయటకు తేలాయి.ఇలా చేసావేంటి మొదలు పెట్టేటప్పుడు ఒకరకంగా మంచిగా నాణ్యతతో కడతాను అని చెప్పారు ఇలా కడుతున్నారేంటి అని లబ్ధిదారుడు నిలదీయగా ఇంతకంటే మంచిగా ఎవరూ కట్టరు అని సదరు కాంట్రాక్టర్ ఎదురు తిరగటంతో ఓపిక నశించిన లబ్ధిదారుడు ఆ నాసిరకపు నిర్మాణాన్ని డ్రిల్లింగ్ మిషన్ పెట్టీ మొత్తం పగులగొట్టి మరల నిర్మాణం చేపట్టడానికి సమాయత్తమైనాడు.అసలే పైసలు లేక నానా ఇబ్బందులు పడుతుంటే ఇదొక అదనపు ఖర్చు తోడయ్యింది ఆ పేద కుటుంబానికి.ఒక ఇంటి దగ్గర సబ్జెక్టు మాత్రమే సుమా.ఇటువంటి నాసిరకపు నిర్మాణాలను గోదావరి ఇసుక అని చెప్పి స్థానికంగా వాగుల్లో దొరికే ఇసుకతో నిర్మాణాలు చేపడు తున్నారు. నాణ్యత లేని కంకర ను వాడుతున్నారు. అమాయక గిరిజనుల్ని,పేద ప్రజల్ని బిల్డర్ ల అవతారం ఎత్తి మోస గిస్తున్నారు. ఇంత తతంగం జరు గుతున్నా సంబంధిత హౌసింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తున్నారు. ఈ నిర్మా ణాలపై పర్యవేక్షణ కరువైందని, స్థాని కంగా ఉంటూ నిర్మాణం చేపట్టే టప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వవ లసిన అధికారులు ఎప్పుడో ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నారని లబ్ధిదా రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఇళ్ల నిర్మా ణంలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ కరువ య్యిందని, అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనప డుతుందని, మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులను కొంతమందిని అమాయకులని చేసి కాం ట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిం చకుండా ఇష్టం వచ్చిన రీతిలో నాసిరకపు నిర్మా ణాలు నిర్మిస్తూ ఉంటే అధికారులు చూస్తూ ఉన్నారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. అధికా రులుఇకనైనానిద్రమత్తువీడతారో వీడరో చూడాలి.



నాసిరకపు నిర్మాణాన్ని తీసివేస్తున్న దృశ్యం

## ఆదివాసీల అభివృద్ధి భాగస్వామ్యం అవుతాం

**అసాంఘిక శక్తులకు దూరంగా ఉండండి**

**వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**నెస్లే కంపెనీకి అభినందనలు**

**అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ (ఓఎస్డీ) నరేందర్**

**చర్ల,అక్టోబర్ 15, ( ప్రభాతవార్త )**

శాంతి భద్రత పరిరక్షణతోపాటు మారుమూల గ్రామాల ఆదివాసీల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అడిషన్ ఎస్పీ ఆపరేషన్స్ ( ఓఎస్డీ ) నరేందర్ అన్నారు.భుదవారం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండల పరిధి ఛత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడు గ్రామాన్ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్



ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సిఆర్పిఎఫ్ 141బిఎన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్ సీఐ రాజు వర్మ ఇతర పోలీస్ అధికారులతో సందర్శించారు. మావోయిస్ట్ ప్రభావిత గ్రామంలోని 250 కుటుంబాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు నెస్లే కంపెనీ సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.డెంగీ మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో మరింత చేరువుగా సమాచారం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రజలకు అటు గ్రామస్తులకు మరింత సమాచారం క్షణాలు తెలుసుకోవాలంటే ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లో ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కర రావు బృందం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు మరింతగా గ్రామాల్లోకి వెళ్లే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. మండలానికి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని నెట్వర్క్ ను మరింతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్ళకుండా చేతిలో మొబైల్ ఫోన్ నెట్వర్క్ ఉంటే దేశంలో జరిగే ప్రతి విషయాన్ని కరెంట్ అఫైర్స్ ను తెలుసుకునే అవకాశం ఉంటుందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పంచాయితీలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందజేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. తొలుత కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ డైరెక్టర్ ఎం అరవింద్, ఐ టి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి గణేష్ కుమార్, ఏటీఎం జి సుభాష్, ఎస్ డి ఈ సక్రు, ఎంఆర్డివి శివరాంజి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీ సుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 8 సైజ్ ఫోటోలనుపెన్ డ్రైవ్లో సాఫ్ట్ కాపీ నిపోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీస్ పి ఆర్ వో సెక్షన్లో అందజేయా లన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్స హికులు అత్య వసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరి త్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్ట లను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరి న్ని వివరాలకోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం



వైరా అక్టోబర్ 15 (ప్రభాతవార్త)

వ్యవసాయ మార్కెట్ కమిటీ. వైరా కార్యాలయం నందు నూతన పాలకవర్గ సమావేశం బోళ్ళ గంగారావు. చైర్మన్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రం మార్కెట్ చెక్పోస్ట్ ఆదాయము పెంచుట మార్కెట్ అభివృద్ధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ గురించి మరియు యాడ్ నందు సిసి రోడ్డు గురించి. సభ్యులైన తోటకూర నాగేశ్వరరావు.పొట్టపల్లి గోపి,పునాటి బాబురావు,బానోత్ మురళీకృష్ణ,జాలాది తిరుపతిరావు.కాశీ మల్ల వెంకటేశ్వరావు,షేక్ మోలాలి, రేచర్ల సత్యం,మోతుకూరి వెంకటేశ్వరావు,శ్రీమతి రేచర్ల మల్లేశ్వరి, బొర్రా రాజశేఖర్ మరియు శ్రీమతి కరుణ శ్రీ వ్యవసాయ అధికారి వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి సహాయ కార్యదర్శి సూపర్వైజర్ .జె.ఎం.ఎస్ .మరియు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

## గంజాయి ని స్వాధీనం చేసుకున్న కామేపల్లి పోలీసులు ఇరువురు అరెస్ట్

కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాత వార్త:

కామేపల్లి మండలంలో ఇరువురు వ్యక్తులు నుండి ఒక కేజీ 485 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ బుధవారం విలేకరు లకు తెలిపారు.ఆయన తెలిపి న వివరాలు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద మంగ ళవారం రాత్రి ఎస్సై తన సిబ్బం దితో వాహనాలు తనిఖీ చేస్తుం డగా ఇద్దరు వ్యక్తులు పోలీసు లను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టు కుని వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి ఒక కేజీ 485 గ్రాములు లభించిందని దాని విలువ రూ.74,250 లు ఉంటుందని వారి వద్ద పల్సర్ వాహనం,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వారు మండలం లోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన పల్లపు వేణు,ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ యాసిన్ గా గుర్తించి వారిని పోలీస్ స్టేష న్ కు తరలించినట్లు వివరించా రు.వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని వస్తున్నారని వివరించారు. కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి సూచన మేరకు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు ఖమ్మం తరలించినట్లు తెలి పారు.అభి అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## రైతులు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి



కామేపల్లి,అక్టోబర్ 15 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం లోని రైతులు తమ పశువుల కు వెంటనే గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాల ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ జి.నాగులు కోరారు.జా తీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం నుండి నెల రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. తొలి రోజు మండలంలోని గోపాలపురం,రామకృష్ణాపురం గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు తరచుగా వచ్చే వివిధ రకాల వ్యాధులకు పశు వైద్యశాలలో డాక్టర్ ని సంప్ర దించి వైద్యం చేయించుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎన్. రాంబాబు, శిరీష, వంశీ, ధర్మ, జానీ, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు అవగాహన



రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు బుధవారం రాజాపేట లో అవగాహన కార్యక్రమం జరిగింది.రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక వైద్యాధికారి మోసెస్ రాజ్ ఆధ్వర్యంలో సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ విజయ్ మండలంలోని రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, అంగన్వాడీ, పోలీస్, విద్యుత్ శాఖ,ఆరోగ్య శాఖ అన్ని శాఖ లవారికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ లో డాక్టర్ చందన, హెచ్. ఈ. ఒ భీకు నాయక్, పి. హెచ్. ఎన్. ప్రేమలత, హెచ్. వీ. విజయలక్ష్మి మ్, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నిక



నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నేరేడుచర్ల యూనిట్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె జానిమియా, దున్న శ్యామ్ ఆధ్వర్యంలోఎన్నిక నిర్వహించారు అధ్యక్షులుగా జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బి.సురేందర్ రెడ్డి, కోశాధికారిగా మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా చందు నాయక్, చంద్రమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అన్వేష్, జాయింట్ కార్యదర్శిగా కే.గోపి, జయమ్మ, పబ్లిసిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఈసి మెంబర్లుగా విజయ, వెంకటేశం, పి.గోపిలనుఎన్నుకున్నారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోటు వెంకటేశ్వర్ రావు, మదిపడగా సైదులు, శ్రవణ్ కుమార్, వెంకటయ్య, అల్లి సతీష్, నరేష్ నాయక్, డి.బాలు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య నిరసన

వైరా అక్టోబర్ 15 (ప్రభాతవార్త)

వైరా మండలం తాటిపూడి గ్రామం లో భర్త ఇంటి ఎదుట భార్య నిరసన చేపట్టింది. వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన బండారుపల్లి సురేష్ అనే యువకుడు ప్రేమించి వివాహం చేసుకుని మోసం చేశాడని భార్య రమణ ఆందోళన చేపట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందిం చటంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించి భర్త పై వైరా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. బాధితురాలు రమణ మాట్లాడుతూ సురేష్ అనే వ్యక్తి గత ఆరు సంవత్స రాలుగా తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని రెండు సంవత్స రాల క్రితం దేవాలయంలో పెళ్లి చేసుకొని తనను మానసికంగా వేధిస్తున్నాడని పెళ్లి చేసుకున్న తర్వాత తన ఇంటికి తీసుకు వెళ్తానని చెప్పి తీసుకు వెళ్లకుండా తల్లాడ మండలం నారాయణపురం గ్రామం ఎరుకల కాలనీ లో తన ఇంట్లోనే ఉంచి వారానికి ఒకసారి వచ్చి వెళుతుంటాడని, వచ్చినప్పుడు కూడా తాగి వచ్చి ఇష్టం వచ్చినట్టు అసభ్యకరమైన పదజాలంతో దుసిస్తూ కొడుతుండేవాడని ఆవేదన వ్యక్తం చేసింది.



## పోషకాల తో కూడిన ఆహారం తీసుకోవాలి

ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం

రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం అన్నారు.బుధవారం పోషణ మాసంలో భాగంగా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఐసిడిఎస్ అధికారిని రెక్కల స్వరాజ్యం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలతో కూడినటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని, గర్భిణీ,బాలింతలు ఎక్కువ ఆహారాన్ని పోషక విలువలు కలిగినటువంటి సమతులఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఐసిడిఎస్ అధికారిని సిడిపిఓ రెక్కల స్వరాజ్యం తల్లులకు పలుఅంశాలను వివరించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. సామూహిక శ్రీమంతాలు,అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణకుమారి, జంగమ్మ, జ్యోతి, నజుమున్నిస, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట నరసమ్మ,ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలి...




ఆలేరు, అక్టోబర్ 15,ప్రభాతవా

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా, రాష్ట్ర పతికి పంపడం,రాష్ట్ర పతి దగ్గర పెండింగ్ లో ఉండడం,పార్లమెంట్ లో ఆమోదం తెలిపి రాజ్యాంగం లో 9 వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది అని అన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ లు అమలు అయ్యేటట్లు పోరాటం చేయాలాని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పొలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్,మండల కమిటీ సభ్యులు సంఘీ రాజు, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

. రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :





పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం అన్నారు. బుధవారం పోషణ మాసంలో భాగంగా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఐసిడిఎస్ అధికారిని రెక్కల స్వరాజ్యం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలతో కూడినటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని, గర్భిణీ, బాలింతలు ఎక్కువ ఆహారాన్ని పోషక విలువలు కలిగినటువంటి సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్ అధికారిని సిడిపిఓ రెక్కల స్వరాజ్యం తల్లులకు పలు అంశాలను వివరించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణకుమారి, జంగమ్మ, జ్యోతి, నజుమున్నిస, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట నరసమ్మ, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.